సూర్య www.suryaa.com

# ప్రజ్ఞ

suryaapragnamagazine@gmail.com

బుధవారం 07 జనవరి 2026 పేజీలు 8






ఏపిపిఎస్‌సి & టిజిపిఎస్‌సి


## నూతన సంవత్సరం.... నిర్ణయం తీసుకునే సమయం....

ఎకానమి ★ REASONING ★ జాగ్రఫీ




ప్రజ్ఞ సంచిక కోసం

క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి



# ఏపిపిఎస్‌సి & టిజిపిఎస్‌సి

# నూతన సంవత్సరం.... నిర్ణయం తీసుకునే సమయం....

**ప్రతి కొత్త సంవత్సరం బోలెడన్ని లక్ష్యాలతో బయలుదేరుతుంది. వీటినే టార్గెట్స్ అంటారు. ఈ టార్గెట్స్‌ని కొందరు రీచ్ అవుతారు. మరి కొందరు కారు. కొందరు అవుతారు, మరికొందరు కారు అనడానికి మధ్యన ఉండేది వారివారి మధ్య ఉన్న అదృష్టం కాదు. కఠోరశ్రమ.**

అరె..! గవర్నమెంట్ జాబ్ భలే కొట్టాడే అంటారు. భలే కొట్టాడు కాదు, భలే కష్టపడ్డాడు అనాలి. జాబ్ సాధించిన వారికి ఒక్కొక్కరి వద్ద టన్నుల కొద్ది సబ్జక్టు ఉంటుంది పి.హెచ్‌డి., చేసినంత. ఊరికే గవర్నమెంట్ జాబ్ రాదు. ఎట్టి పరిస్థితుల్లోనూ రాదు. ఈ కొత్త సంవత్సరంలో మీరు చేయవలసిన ప్రధాన మయిన పని మీ కొరకు సహాయం చేసేవారిని 'దీవించండి' అని దేవుడిని కోరండి. వాళ్ళు బాగుంటేనే మీకు వారు సహాయం చేయగలరు. అంతేగాని విమర్శించకండి. మనకు మేలు చేసిన వారిపట్ల కృత జ్ఞతగా ఉండండి. ఈ కృతజ్ఞత మీకు, మీ విజయానికి ఎక్కడో ఒకచోట ఉపయోగపడుతుంది. మీరు సాయం చేసిన వారే మీకు సాయం చేయవలసిన పనిలేదు. వేరేవారు మీకు చేసే సాయం కూడా దీని కిందకి వస్తుంది.

రెండోది, పోటీ పరీక్షలకి ప్రిపేరయ్యే మీరు నానా విషయాల్లో జోక్యం చేసుకోవద్దు. దీనివల్ల మీకు తెలియకుండానే మీలో ఈర్ష్య మొదలవుతుంది. విజయం సాధించిన వారిపట్ల ఇలాంటి భావాలు కలిగే అవకాశాలున్నాయి. మీరు గెలిచిన వారిని చూసి ఈర్ష్య పడకండి. మీకూ ఒకరోజు వస్తుంది. ఆ రోజు మీదే. ఈర్ష్య మనలను దహించివేస్తుంది. మనం సాధించ వలసిన లక్ష్యాన్ని నిర్వీర్యం చేస్తుంది. కనుక ఈర్ష్య పడకండి. స్ఫూర్తిగా తీసుకోండి.

మూడోది, ద్వేషం. ఈ రోజున సోషల్ మీడియా ఓపెన్ చేస్తే చాలు. ఈర్ష్యా ద్వేషాలు టన్నుల కొద్దీ ఉన్నాయి. తమకు సంబంధం లేని, తెలియని విషయాలపై కూడా మిడిమిడి జ్ఞానాలతో విమర్శించడం, ద్వేషించడం మామూలైయింది. ఈ ద్వేషం మనలను దహించివేస్తుంది. ఎదుటివారిని మనం చూసే చూపు మారాలి. ఆ చూపులో కరుణ చూపాలి. ద్వేషించు కుంటూ పోతే అది పెరిగిపోతుంది తప్ప తగ్గదు. ఈ నూతన సంవత్సరంలో మనం అనుకున్న లక్ష్య సాధనకు ద్వేషాన్ని వదిలివేయాలి. ద్వేషించుకుంటూ పోతే చివరకు మనం మాత్రమే మిగులుతాము. మనతో ఎవరూ ఉండరు.

నాలుగవది, అసంతృప్తి. సోషల్ మీడియాలో మీరు ఎక్కువగా ఉన్నట్లయితే మీలో ఖచ్చితంగా అసంతృప్తి బయలుదేరుతుంది. వాళ్ళు సాధించగలిగారు, మనం సాధించలేకపోతున్నామనే బాధ మరియు అసంతృప్తి మీలో బయలుదేరితే మీరు ఈ కొత్త సంవత్సరం లక్ష్యం సాధించలేరు. 'నేను కూడా వాళ్ళలాగా ఈ కొత్త సంవత్సరంలో జాబ్ సాధించాలి' అన్న కసి పెంచుకోవాలి తప్ప, మనలను మనం బలహీనం చేసుకోకూడదు. మనం సాధించవలసిన లక్ష్యాన్ని వదిలి అసంతృప్తి బాటలు వేసుకుంటూ పోతే కొన్నాళ్ళకు మనకు మనం గానే మిగిలిపోతాం.

**నూతన సంవత్సరం సందర్భంగా మనం కొన్ని లక్ష్యాలను నిర్దేశించుకుంటాం.. ఈ నూతన సంవత్సరంలో మీరు, మీరనుకున్న లక్ష్యాన్ని సాధించాలంటే, ఖచ్చితంగా ఈర్ష్య, ద్వేషం, అసంతృప్తి వదిలి వాటిస్థానంలో మరింత కష్టపడడం, స్ఫూర్తి పొందటం లాంటివి చేయాలి. కొత్త సంవత్సరం కొత్త నోటిఫికేషన్లు సిద్ధంగా ఉన్నాయి. మనం ఎంతవరకు అందిపుచ్చుకోగలం అనే దానిపైనే మన విజయం ఆధారపడి ఉంటుంది.**



కనుక ఈ నూతన సంవత్సరంలో మీరు, మీరనుకున్న లక్ష్యాన్ని సాధించాలంటే, ఖచ్చితంగా ఈర్ష్య, ద్వేషం, అసంతృప్తి వదిలి వాటిస్థానంలో మరింత కష్టపడడం, స్ఫూర్తి పొందటం లాంటివి చేయాలి. అసలే నూతన సంవత్సరం, ప్రభుత్వాలు నోటిఫికేషన్లు ఇవ్వటానికి ముందుకొస్తున్నాయి, కనుక ఈ గవర్నమెంట్ జాబ్ సాధనలోకి రావాలంటే మీరు చేయవలసినది ప్రభుత్వాలపై నమ్మకం పెట్టి ప్రిపేరవ్వటమే. ఇక్కడ ఒక విషయం చెప్పాలి. పంట పండుతుంది అన్న నమ్మకంతో రైతు విత్తనాలు నాటుతాడు. సినిమా హిట్ అవుతుందని నిర్మాత కోట్లు పెట్టి సినిమా తీస్తాడు. కాని మనం నోటిఫికేషన్లు వస్తాయని చెపుతున్నా చదవము. ఇదే అపనమ్మకం అంటే.

ఈ సంవత్సరం మీరు మరో ధృడ నిర్ణయం తీసుకోవాలి. అదేమంటే, మీ కెరీర్‌ని బలపరచుకునే అవకాశం మీకు వచ్చింది మరియు ఒక నిర్ణయం తీసుకునే అవకాశం కూడా వచ్చింది. గవర్నమెంట్ జాబ్ రావాలంటే మీరు బాగా కష్టపడి చదవాలి, శ్రమించాలి. ఎన్నో బుక్స్‌ని మధించాలి. అంతకు మించి ఓర్పు కావాలి. ఆ ఓర్పు భూదేవంత ఉండాలి. అలాగయితేనే సర్కారీ నౌకరీ వస్తుంది. ఇదంతా చేయగలం అనుకుంటేనే ప్రిపరేషన్‌లో కూర్చోండి. లేకపోతే ప్లాన్ బికి వెళ్ళిపోండి. ఇక్కడ సమయం ముఖ్యం. వయసు ముఖ్యం. కాలగతిలో కేలండర్‌లు మారిపోతుంటాయి. వయసు పైబడిపోతుంటుంది. కనుక ఒక గట్టి నిర్ణయం తీసుకునే మంచి సమయం ఇది. ఈ నిర్ణయం మీకు మీరు తీసుకోవాలి. వేరే ఎవరో చెప్పేది కాదు. మీకు మీ కెరీర్ ముఖ్యం. గవర్నమెంట్ జాబ్‌లు వస్తాయి. అది కూడా గట్టిగా కష్టపడి చదవాలి. ఇంతకుముందే మీకు నేను చెప్పినట్లు టన్నులకొద్దీ సబ్జక్టు ఉండాలి, చదవాలి. అంతటి ఓర్పు ఉండాలి. కనుక ఈ సంవత్సరం ప్రారంభంలో నిర్ణయం తీసుకోండి.

ఇక నోటిఫికేషన్లు వస్తాయా? అని ఉభయ తెలుగు రాష్ట్రాలలో చాలామంది అడుగుతున్న ప్రశ్న. అసలు నోటిఫికేషన్‌లు రాకుండా ఎపుడున్నాయి? ప్రతిసారి కొన్నేళ్ళ గ్యాప్‌తో వస్తూనే ఉన్నాయి. గట్టి శ్రమ చేసిన వారిని తీసుకెళ్ళి ఉద్యోగాలలో కూర్చోబెడుతూనే ఉన్నాయి. కోర్టు కేసుల వల్ల కొంత ఆలస్యమవుతున్న మాట నిజమే. అది కూడా కొంత కాలం పట్టవచ్చు. కానీ ఏదో ఒక రోజు కోర్టులు కూడా తీర్పు చెప్పవలసిందే. ఆంధ్రప్రదేశ్ గ్రూప్-2 విషయంలో కూడా ఇదే కదా జరిగింది. అయితే ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు జాబ్ కేలండర్ ఇస్తామని అంటున్నాయి, అంటూ ముందుకొస్తున్నాయి. ఇది సంతోష పరిణామం. ఇదో ట్రెండ్ మొదలయితే ఇంకా మంచిది. ఒక్కసారి కనుక ప్రభుత్వాలు జాబ్ కాలెండర్ కనుక ఇవ్వగలిగితే, ఇక ప్రతి ఏడూ జాబ్ కాలెండర్ వచ్చేస్తుంది. దీంతో సంవత్సరాల తరబడి నిరీక్షణ ఉండనక్కరలేదు. ఒక సంవత్సరం ఒకవేళ జాబ్ మిస్సయితే, తదుపరి సంవత్సరంలోనైనా ఉద్యోగం సాధించవచ్చు. ఇలా జాబ్ కేలండర్ ఇవ్వడం ప్రభుత్వానికి తన పాలనలో కొత్త రక్తం ఎక్కించినట్లవుతుంది. ఏతావాతా నేను చెప్పేది ఒక్కటే, కొత్త సంవత్సరం, కొత్త నోటిఫికేషన్లు వస్తూనే ఉంటాయి. మనం ఎంతవరకు అందిపుచ్చుకోగలం అనేది మీరు నిర్ణయం తీసుకోండి. ప్లాన్ ఏ నా ! ప్లాన్ బి నా? మీరు ఎలాంటి నిర్ణయం తీసుకున్నా అది కెరీర్ ఉన్నతికి ఉపయోగపడాలి. మీరు శిఖరం అంత ఎత్తుకు ఎదగాలి.

**బెస్ట్ ఆఫ్ లక్ &**
**హ్యాపీ న్యూ ఇయర్ 2026**



**హిస్టరీ రఫీసార్**
**అసిస్టెంట్ ప్రొఫెసర్**
**సెల్: 9848827238**

### స్పెషలిస్ట్ క్యాడర్ ఆఫీసర్ ఉద్యోగాల భర్తీ

దేశ వ్యాప్తంగా ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచుల్లోని వివిధ విభాగాల్లో ఒప్పంద ప్రాతిపదికన ఖాళీగా ఉన్న 1146 స్పెషలిస్ట్ క్యాడర్ ఆఫీసర్ ఉద్యోగాల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతూ నోటిఫికేషన్ విడుదల చేసింది. మొత్తం పోస్టుల్లో వీపీ వెల్త్(ఎస్ఆర్ఎం) పోస్టులు 582, ఏవీపీ వెల్త్ (ఆర్ఎం) పోస్టులు 237, కస్టమర్ రిలేషన్షిప్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు 327 వరకు ఉన్నాయి.

సంబంధిత పోస్టులను అనుసరించి సంబంధిత విభాగంలో డిగ్రీ ఉత్తీర్ణతతో పొంది ఉండాలి. అలాగే నోటిఫికేషన్లో సూచించిన విధంగా పని అనుభవం కూడా ఉండాలి. అభ్యర్థుల వయోపరిమితి పోస్టులను అనుసరించి 2025 మే 1వ తేదీ నాటికి 20 నుంచి 42 ఏళ్ల మధ్య ఉండాలి. ఓబీసీకి మూడేళ్లు, ఎస్సీ, ఎస్టీకి ఐదేళ్లు, పీడబ్ల్యూబీడీ అభ్యర్థులకు పదేళ్ల వరకు వయసులో సడలింపు ఉంటుంది.

ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఆన్లైన్ ద్వారా జనవరి 10, 2026వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు ఫీజు కింద జనరల్, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులు రూ.750 చొప్పున చెల్లించవల్సి ఉంటుంది. ఎస్సీ, ఎస్టీ, పీడబ్ల్యూబీడీ అభ్యర్థులకు ఎలాంటి ఫీజు లేదు. ఎలాంటి రాత పరీక్ష లేకుండానే విద్యార్హతలు, ఇంటర్వ్యూ ఆధారంగా తుది ఎంపిక ఉంటుంది.

### అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీ

ఆంధ్రప్రదేశ్‌లో వివిధ ఆస్పత్రుల్లో రెగ్యులర్ ప్రాతిపదికన వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న 220 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతూ మెడికల్ సర్వీసెస్ రిక్రూట్మెంట్ బోర్డ్ నోటిఫికేషన్ విడుదల చేసింది. జనరల్ మెడిసిన్, రేడియాలజీ, గైనకాలజీ, అనస్థీషియా, జనరల్ సర్జరీ, ఎమర్జెన్సీ మెడిసిన్, రేడియేషన్ థెరపీ, ఆప్తాల్మాలజీ, పీడియాట్రిక్స్, హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ తదితర విభాగాల్లో ఈ పోస్టులను భర్తీ చేయనుంది. పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు సంబంధిత విభాగంలో గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి ఎండీ, ఎంఎస్, డీఎన్బీ, డీఎం, ఎంసీహెచ్లో ఏదైనా ఒక డిగ్రీలో ఉత్తీర్ణత పొంది ఉండాలి. అలాగే సంబంధిత పనిలో అనుభవం కూడా ఉండాలి. అభ్యర్థుల గరిష్ఠ వయోపరిమితి జులై 1, 2025 నాటికి 18 ఏళ్ల నుంచి 42 ఏళ్లు మధ్య ఉండాలి.

## విద్య, ఉద్యోగ సమాచారం

ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్, అభ్యర్థులకు ఐదేళ్లు, పీడబ్ల్యూబీ అభ్యర్థులకు పదేళ్ల వరకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది. ఈ అర్హతలు ఉన్న వారు ఎవరైనా ఆన్లైన్ విధానంలో జనవరి 22, 2026వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు ఫీజు కింద జనరల్ అభ్యర్థులు రూ.2000, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్, పీడబ్ల్యూబీ అభ్యర్థులు రూ.1500 చొప్పున ఫీజు చెల్లించవల్సి ఉంటుంది. ఎలాంటి రాత పరీక్ష లేకుండానే మెరిట్ ఆధారంగా అభ్యర్థుల ఎంపిక ఉంటుంది. ఎంపికైన వారికి నెలకు రూ.68,900 నుంచి రూ.2,05,500 వరకు జీతంగా చెల్లిస్తారు.

### ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్లో ఉద్యోగాలు

దేశ వ్యాప్తంగా ఉన్న వివిధ రాష్ట్రాల్లో ఖాళీగా ఉన్న ట్రేడ్, టెక్నీషియన్, గ్రాడ్యుయేట్ అప్రెంటిస్ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతూ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ ప్రకటన కింద మొత్తం 501 అప్రెంటిస్ ఖాళీలను భర్తీ చేయనుంది. అర్హత కలిగిన అభ్యర్థులు ఆన్లైన్ విధానంలో జనవరి 12, 2026వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవచ్చు. మెకానికల్, ఎలక్ట్రికల్, టెలీకమ్యూనికేషన్ అండ్ ఇనుస్ట్రుమెంటేషన్, మెషినిస్ట్, డేటా ఎంట్రీ, సివిల్, ఫిట్టర్ తదితర విభాగాల్లో ఈ పోస్టులను భర్తీ చేస్తారు. ఇతర వివరాలకు ఐఓఎల్ వెబ్‌సైట్ చూడండి.

# ఇండియన్ పాలిటీ

# భారత రాష్ట్రపతి అధికారాలు - విధులు

**భారత రాష్ట్రపతి- అధికారాలు మరియు విధులు**

రాష్ట్రపతి వినియోగించే అధికారాలు మరియు నిర్వర్తించే విధులను క్రింది శీర్షికల కింద అధ్యయనం చేయవచ్చు:

1. కార్యనిర్వాహక అధికారాలు
2. శాసన అధికారాలు
3. ఆర్థిక అధికారాలు
4. న్యాయ అధికారాలు
5. దౌత్య అధికారాలు
6. సైనిక అధికారాలు
7. అత్యవసర అధికారాలు

**1. కార్యనిర్వాహక అధికారాలు**

రాష్ట్రపతి భారత గణతంత్ర రాజ్యాధినేత, దేశ మొదటి పౌరుడు. 53వ ప్రకరణ ప్రకారం, కేంద్ర కార్యనిర్వహణాధికారం రాష్ట్రపతికి ఉంటుంది. అతడు ఈ అధికారాలను రాజ్యాంగం ప్రకారం స్వయంగా కానీ, తన కింది అధికారుల ద్వారా కానీ నిర్వహిస్తారు. రాష్ట్రపతి నిర్వహించే సమస్త అధికారాలు కార్యనిర్వాహణాధికారం అనే భావనలోనే ఉంటాయని జె.సి. జోహారి పేర్కొన్నారు.

రాష్ట్రపతి భారత గణతంత్రానికి ప్రధాన కార్య నిర్వహణాధిపతి. ప్రకరణ 74(1) ప్రకారం, ప్రధాన మంత్రి అధ్యక్షతనగల కేంద్రమంత్రి మండలి సలహా, సహాయాలతో రాష్ట్రపతి తన విధులను నిర్వహిస్తారు. తన క్రింది అధికారుల ద్వారా రాజ్యాంగం ప్రకారం అధికార నిర్వహణ చేయాలని 53వ ప్రకరణ తెలుపుతుంది.

ప్రకరణ 77 ప్రకారం, కార్యనిర్వహణాధికారాలు రాష్ట్రపతి పేరు మీదే ప్రకటించాలి. రాష్ట్రపతి ఈ కార్య నిర్వహణాధికారం నిర్వహించడానికి అనేక నియామకాలు చేస్తాడు. రాజ్యాంగ సూత్రాల ప్రకారం వారిని తొలగిస్తాడు. కార్యనిర్వహణాధికారాలను (Executive Powers) క్రింది విధంగా పేర్కొనవచ్చు.

- భారత ప్రభుత్వంలోని అన్ని కార్యనిర్వాహక చర్యలు అధికారికంగా రాష్ట్రపతి పేరుతోనే జరుగుతాయి.
- తన పేరుతో జారీ చేయబడే ఉత్తర్వులు మరియు ఇతర పత్రాలు ఎలా ధృవీకరించబడాలో నియమాలను రూపొందించగలడు.
- కేంద్ర ప్రభుత్వ పనుల సౌలభ్య నిర్వహణకు, మంత్రుల మధ్య పనుల పంపిణీకి నియమాలను రూపొందించగలడు.



- ప్రధానమంత్రిని మరియు ఇతర మంత్రులను నియమిస్తాడు. వారు రాష్ట్రపతి సంతృప్తి మేరకు పదవిలో ఉంటారు.
- భారత అటార్నీ జనరల్‌ను నియమించి, అతని వేతనాన్ని నిర్ణయిస్తాడు. అటార్నీ జనరల్ కూడా రాష్ట్రపతి సంత ృప్తి మేరకు పదవిలో ఉంటాడు.
- కింది అధికారులను నియమిస్తాడు:
  - కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (CAG)
  - ప్రధాన ఎన్నికల కమిషనర్ , ఇతర ఎన్నికల కమిషనర్లు
  - యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్, సభ్యులు
  - రాష్ట్రాల గవర్నర్లు
  - ఆర్థిక సంఘం చైర్మన్, సభ్యులు మొదలైనవారు
- కేంద్ర పరిపాలనకు సంబంధించి సమాచారం, శాసన ప్రతిపాదనలను ప్రధానమంత్రి నుండి కోరగలడు.
- ఏదైనా మంత్రి తీసుకున్న నిర్ణయం మంత్రివర్గం పరిశీ లించకుండా ఉంటే, దాన్ని మంత్రివర్గం ముందుకు తీసుకురావాలని ప్రధానమంత్రిని ఆదేశించగలడు.
- ఎస్సీలు, ఎస్టీలు మరియు ఇతర వెనుకబడిన వర్గాల పరిస్థితుల పరిశీలనకు కమిషన్‌ను నియమించగలడు.
- కేంద్ర-రాష్ట్ర, రాష్ట్రాల మధ్య సహకారాన్ని పెంపొందిం చేందుకు అంతర్రాష్ట్ర మండలిని ఏర్పాటు చేయగలడు.
- కేంద్ర పాలిత ప్రాంతాలను రాష్ట్రపతి నియమించిన పరిపాలకుల ద్వారా ప్రత్యక్షంగా పాలిస్తాడు.
- ఏ ప్రాంతాన్నైనా షెడ్యూల్డ్ ప్రాంతంగా ప్రకటించగలడు. షెడ్యూల్డ్ మరియు గిరిజన ప్రాంతాల పరిపాలనపై ప్రత్యేక అధికారాలు కలిగి ఉంటాడు.

**2. శాసన అధికారాలు** (Legislative Powers)

రాష్ట్రపతి భారత పార్లమెంటులో భాగస్వామి. ఆయనకు ఉన్న శాసన అధికారాలు:

- పార్లమెంటును సమావేశపరచడం, వాయిదా వేయడం (ప్రోరోగ్) మరియు లోక్‌సభను రద్దు చేయడం. రెండు సభల సంయుక్త సమావేశాన్ని పిలవగలడు (దానికి లోక్‌సభ స్పీకర్ అధ్యక్షత వహిస్తారు).
- సాధారణ ఎన్నికల అనంతరం మొదటి సమావేశంలో మరియు ప్రతి సంవత్సరం మొదటి సమావేశంలో పార్లమెంటును ఉద్దేశించి ప్రసంగిస్తాడు.
- పార్లమెంట్‌లో పెండింగ్‌లో ఉన్న బిల్లులపై లేదా ఇతర విషయాలపై సందేశాలు పంపగలడు.
- స్పీకర్, డిప్యూటీ స్పీకర్ పదవులు ఖాళీగా ఉన్నప్పుడు లోక్‌సభ సభ్యుడిని అధ్యక్షత వహించేందుకు నియమిం చగలడు. రాజ్యసభలో కూడా ఇలాగే చేయగలడు.
- సాహిత్యం, శాస్త్రం, కళలు, సామాజిక సేవలలో విశేష అనుభవం ఉన్న 12 మందిని రాజ్యసభకు నామినేట్ చేస్తాడు.
- ఆంగ్లో-ఇండియన్ సముదాయం నుండి ఇద్దరు సభ్యులను లోక్‌సభకు నామినేట్ చేయగలడు.
- పార్లమెంట్ సభ్యుల అనర్హతలపై ఎన్నికల కమిషన్ సలహాతో నిర్ణయం తీసుకుంటాడు.
- కొన్ని రకాల బిల్లులను ప్రవేశపెట్టడానికి రాష్ట్రపతి ముందస్తు అనుమతి అవసరం. ఉదా:
  - సమీక ృత నిధి నుండి ఖర్చుతో కూడిన బిల్లులు
  - రాష్ట్రాల సరిహద్దుల మార్పు లేదా కొత్త రాష్ట్రాల ఏర్పాటు సంబంధించిన బిల్లులు
- పార్లమెంట్ ఆమోదించిన బిల్లుపై రాష్ట్రపతి:

1. ఆమోదం ఇవ్వవచ్చు, లేదా
2. ఆమోదాన్ని నిరాకరించవచ్చు, లేదా
3. (మనీ బిల్ కాకపోతే) పునర్విచారణ కోసం తిరిగి పంపవచ్చు. కానీ అదే బిల్లును పార్లమెంట్ మళ్లీ ఆమోదిస్తే, రాష్ట్రపతి తప్పనిసరిగా ఆమోదం ఇవ్వాలి.

- రాష్ట్ర శాసనసభ ఆమోదించి గవర్నర్ ద్వారా రాష్ట్రపతికి పంపిన బిల్లుపై రాష్ట్రపతి:

1. ఆమోదం ఇవ్వవచ్చు
2. నిరాకరించవచ్చు
3. (మనీ బిల్ కాకపోతే) రాష్ట్ర శాసనసభకు తిరిగి పంపవచ్చు రాష్ట్ర శాసనసభ మళ్లీ ఆమోదించినా, రాష్ట్రపతి ఆమోదం ఇవ్వాల్సిన బాధ్యత లేదు.

- పార్లమెంట్ సమావేశంలో లేనప్పుడు ఆర్డినెన్సులు జారీ చేయగలడు. అవి 6 వారాల్లో పార్లమెంట్ ఆమోదం పొందాలి. ఎప్పుడైనా ఉపసంహరించుకోవచ్చు.



**సత్య ఇర్గదిండ్ల**
**9177323403**

# ఎకానమి

## APPSC, TGPSC గ్రూప్-1, 2 JL, DL

**ప్రాక్టీస్ బిట్స్**

**1. ఈ క్రింది వాటిని జతపరుచుము**

ఎ. మాల్యానుగత పన్ను — 1. ఆదాయం పెరిగిన కొలది పన్నురేట్లు పెరుగును.
బి. నిర్ధిష్ట పన్ను — 2. ఆదాయం పెరిగిన కొలది పన్నురేటు తగ్గుట.
సి. పురోగామి పన్ను — 3. వస్తు విలువను బట్టి పన్ను విధించుట.
డి. తిరోగామి పన్ను — 4. వస్తువు బరువు, పరిమాణం బట్టి పన్ను విధించుట.

ఎ. 1,2,3,4 బి. 1,3,4,2
సి. 3,4,1,2 డి. 3,1,2,4

**2. ఈ క్రింది వాటిలో సరైన వరుసక్రమాన్ని గుర్తించండి.**

1. లోహద్రవ్యం 2. వస్తుద్రవ్యం
3. ప్లాస్టిక్ ద్రవ్యం 4. కాగితపు ద్రవ్యం

ఎ. 2,1,4,3, బి. 2,1,3,4
సి. 1,2,4,3 డి. 1,2,3,4

**3. ముందు అనుబంధాల గూర్చి వివరించినది ఎవరు?**

ఎ. మార్షల్ బి. హర్షమన్
సి. రాగ్నర్ నర్క్స్ డి. గుర్నార్ మిర్ధాల్


**4. జతపరుచుము**

ఎ. సామాజిక ద్వందత్వం — 1. మింట్
బి. సాంకేతిక ద్వందత్వం — 2. జెహెచ్ బొకె
సి. విత్త ద్వందత్వం — 3. బెంజిమన్ హిగ్గిన్స్
డి. వినిమయ ద్వందత్వం — 4. ఇమ్మాన్యుయల్

ఎ. 1,2,3,4 బి. 2,4,3,1
సి. 2,3,1,4 డి. 2,3,4,1

**5. బ్రిటీష్ వారు మనదేశం నుండి అక్రమంగా తరలించిన సంపదను ఏమంటారు?**

ఎ. పన్నులు బి. ఋణాలు



సి. హోమ్ ఛార్జీలు డి. పైవన్నీ

**6. అవస్థాపన సౌకర్యాలు అనగా**

1. వ్యవసాయ, పారిశ్రామిక రంగాల వృద్ధి
2. శక్తి, నీటిపారుదల, రోడ్డు రవాణా
3. విద్య, వైద్యం, ఆరోగ్యం
4. బ్యాంకింగ్, భీమా, సమాచారం

ఎ. 2 మరియు 3 మాత్రమే
బి. 3 మరియు 4 మాత్రమే
సి. 2, 3 మరియు 4 మాత్రమే డి. పైవన్నీ

**7. బ్రిటీష్‌పాలనలో భారతీయ వనరుల తరలింపు పుస్తక రచయిత ఎవరు?**

ఎ. నెహ్రూ బి. దాదాబాయి నౌరోజీ
సి. హౌన్స్ సంగర్ డి. డ్యూసెవ్ బెర్రి

**8. ద్వంద ఆర్థిక వ్యవస్థ అనగా సరైనది ఏది?**

1. పల్లెలలో ఒక ఆర్థిక విధానం. పట్టణాలలో మరొక ఆర్థిక విధానం
2. ఇది అభివృద్ధి చెందిన దేశాలలో ఉంటుంది.
3. ఇది అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఉంటుంది.
4. పైవి ఏవీ కావు

ఎ. 1 మాత్రమే బి. 1 మరియు 2 మాత్రమే
సి. 1 మరియు 3 మాత్రమే డి. 3 మాత్రమే

**9. తలసరి ఆదాయం పెరగాలంటే**

ఎ. జాతీయాదాయ వృద్ధి కన్నా జనాభా పెరగాలి
బి. జాతీయాదాయం మరియు జనాభా ఒకే నిష్పత్తిలో పెరగాలి.
సి. జాతీయాదాయ వృద్ధి కన్నా జనాభా వృద్ధి తగ్గాలి.
డి. జీవన ప్రమాణస్థాయి తగ్గాలి.

**10. ఈ క్రింది వానిలో హరించుకుపోయే సహజ వనరు ఏది?**

1. నీరు 2. గాలి
3. పెట్రోలు 4. కలప

ఎ. 1 మాత్రమే బి. 1 మరియు 3 మాత్రమే
సి. 3 మాత్రమే డి. పైవన్నీ

**11. ఈ క్రింది వానిలో ఏది సరైనది?**

ఎ. భారత పేదరిక సమస్య సాపేక్ష పేదరిక సమస్య
బి. అమలులో ఉన్న కులవ్యవస్థ వల్లనే భారత్‌లో పేదరిక సమస్య ఏర్పడినది.
సి. ఆదాయ సంపద పంపిణీలో వ్యత్యాసాల వలన భారత్‌లో పేదరిక సమస్య ఏర్పడినది.
డి. అమెరిక, బ్రిటన్ పేదరికం వలన భారత్‌లో పేదరిక సమస్య ఏర్పడినది.

**12. ఆర్థిక ఆంక్షలు అంటే**

ఎ. వాణిజ్య విస్తరణ
బి. వాణిజ్య సంబంధాలలో కోత
సి. పన్ను విధింపు
డి. నష్టపరిహారం విధింపు

**13. భారతదేశంలో సేవింగ్స్ అధికంగా ఏ రంగం నుండి వస్తున్నాయి?**

ఎ. కార్పోరేట్ రంగం బి. ప్రభుత్వరంగం
సి. కుటుంబ రంగం
డి. బ్యాంకింగ్ రంగం

**జవాబులు :**

1)సి, 2)ఎ, 3)బి, 4)సి, 5)సి, 6)సి, 7)బి, 8)సి, 9)సి, 10)సి, 11)సి, 12)బి, 13)సి




**ఎం.అన్నారెడ్డి**
**సీనియర్ ఫ్యాకల్టీ**
**హనుమకొండ.**

APPSC,TGPSC, DSC, SSC, RRB, POLICE and Other Competitive Exams

# కరెంట్ అఫైర్స్

1. సుపరిపాలన దినోత్సవం ప్రతి సంవత్సరం ఏ తేదీన జరుపుకుంటారు?
డిసెంబర్ 25.
2. సుపరిపాలన దినోత్సవం ఎవరి జయంతి సందర్భంగా జరుపుకుంటారు?
అటల్ బిహారీ వాజ్‌పేయి.
3. 2025లో అటల్ బిహారీ వాజ్‌పేయి ఎన్నో జయంతిని జరుపుకుంటున్నారు?
101వ జయంతి.
4. సుపరిపాలన దినోత్సవం 2025 యొక్క నేపథ్యం ఏమిటి?
ప్రశాసన్ గావ్ కీ ఓర్ (గ్రామాల వైపు పాలన).
5. సుపరిపాలన దినోత్సవాన్ని భారత ప్రభుత్వం ఏ ఏడు స్థాపించింది?
2014.
6. ఇండియన్ కోస్ట్ గార్డ్ (ICG) తన మొట్టమొదటి ఫ్లైట్ సేఫ్టీ సెమినార్ను ఎక్కడ నిర్వహించింది? న్యూఢిల్లీ.
7. ఇండియన్ కోస్ట్ గార్డ్ 26వ డైరెక్టర్ జనరల్ ఎవరు?
పరమేష్ శివమణి.
8. భారతదేశంలో ఎండుద్రాక్ష (Raisin) ఉత్పత్తిలో అగ్రస్థానంలో ఉన్న రాష్ట్రం ఏది?
మహారాష్ట్ర.
9. మహారాష్ట్రలో ఎండుద్రాక్ష పరిశోధనా కేంద్రం ఎక్కడ ఏర్పాటు కానుంది?
సాంగ్లీ.
10. సాంగ్లీ ఎండుద్రాక్షకు GI ట్యాగ్ ఏ సంవత్సరంలో లభించింది?
2016.
11. ఇటీవల పరీక్షించిన K-4 మిసైల్ స్ట్రైక్ రేంజ్ ఎంత?
3,500 కి.మీ.
12. K-4 మిసైల్ను ఏ అణు జలాంతర్గామి నుండి పరీక్షించారు?
INS అరిఘాత్.
13. K-4 బాలిస్టిక్ మిసైల్ను అభివృద్ధి చేసిన సంస్థ ఏది?
DRDO.
14. రూఫ్ టాప్ సోలార్ ఇన్స్టాలేషన్లలో భారతదేశంలో ప్రథమ స్థానంలో ఉన్న రాష్ట్రం ఏది?
గుజరాత్.
15. గుజరాత్ ఎన్ని మెగావాట్ల రూఫ్ టాప్ సోలార్ సామర్థ్యాన్ని సాధించింది?
1,879 MW.
16. PM సూర్య ఘర్: ముఫ్త్ బిజిలీ యోజనలిలి కింద గుజరాత్ మార్చి 2027 నాటికి ఎన్ని ఇళ్లకు సోలార్ ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది? ఒక మిలియన్ (10లక్షలు).
17. రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్ (RVNL) నూతన CMD ఎవరు?
సలీం అహ్మద్.
18. RVNL ఏ కేంద్ర మంత్రిత్వ శాఖ పరిధిలోకి వస్తుంది?
రైల్వే మంత్రిత్వ శాఖ.
19. 2018-20 కాలానికి భారతదేశ మాతృ మరణాల నిష్పత్తి (MMR) ఎంతకు తగ్గింది?
97.
20. జాతీయ ఆరోగ్య విధానం 2017 ప్రకారం MMR లక్ష్యం ఎంత?
100 కంటే తక్కువ.
21. 2019-21 నాటికి భారతదేశంలో సంస్థాగత జననాల (Institutional births) శాతం ఎంతకు పెరిగింది?
89%.
22. ఐక్యరాజ్యసమితి SDG-3 ప్రకారం 2030 నాటికి MMR లక్ష్యం ఎంత?
70 కంటే తక్కువ.





23. భారత నౌకా దళం పునరుద్ధరించిన పురాతన శైలి నౌక పేరు ఏమిటి?
INSV కౌండిన్య.
24. INSV కౌండిన్య తన మొదటి విదేశీ ప్రయాణాన్ని ఏ దేశానికి చేపట్టింది?
ఒమన్ (మస్కట్).
25. INSV కౌండిన్య ఏ నగరం నుండి ప్రయాణాన్ని ప్రారంభించింది?
పోరుబందర్, గుజరాత్.
26. జాతీయ రైతు దినోత్సవం (Kisan Diwas) ఏ తేదీన జరుపుకుంటారు?
డిసెంబర్ 23.
27. జాతీయ రైతు దినోత్సవం ఎవరి గౌరవార్థం జరుపుకుంటారు?
చౌదరి చరణ్ సింగ్.
28. చౌదరి చరణ్ సింగ్ భారతదేశానికి ఎన్నో ప్రధాన మంత్రి?
5వ ప్రధాని.
29. అండర్ 40 లాయర్ అవార్డు 2025 అందుకున్నది ఎవరు?
శుభమ్ అవస్థీ.
30. జాతీయ వినియోగదారుల దినోత్సవం ఎప్పుడు జరుపుకుంటారు?
డిసెంబర్ 24.
31. జాతీయ వినియోగదారుల దినోత్సవం 2025 థీమ్ ఏమిటి?
డిజిటల్ జస్టిస్ ద్వారా సమర్థవంతమైన మరియు వేగవంతమైన పరిష్కారం.
32. గగన్యాన్ మిషన్ కోసం పారాచూట్ పరీక్షలను ఇస్రో ఎక్కడ నిర్వహించింది?
చండీగఢ్ (RTRS ఫెసిలిటీ).
33. గగన్యాన్ మొదటి మానవ సహిత యాత్ర ఎప్పుడు జరగనుంది?
2027 మొదటి త్రైమాసికం.
34. 2025 సంవత్సరంలో భారత్ అదనంగా ఎంత పునరుత్పాదక శక్తి సామర్థ్యాన్ని జోడించింది?
50 GW.
35. ప్రస్తుతం భారతదేశ మొత్తం అణు మరియు పునరుత్పాదక శక్తి సామర్థ్యం ఎంత?
262 GW.
36. 2025లో జోడించిన పునరుత్పాదక శక్తిలో సౌరశక్తి వాటా ఎంత?
35 GW.
37. COP 26 ప్రకారం 2030 నాటికి భారత్ లక్ష్యం ఎంత?
500 GW.
38. నాసా (NASA) 15వ అడ్మినిస్ట్రేటర్‌గా ఎవరు నియమితులయ్యారు?
జారెడ్ ఐజాక్మాన్.
39. 5వ ఆసియా యూత్ పారా గేమ్స్‌లో భారత్ ఎన్నో స్థానంలో నిలిచింది?
7వ స్థానం.
40. ఆసియా యూత్ పారా గేమ్స్ 2025లో భారత్ సాధించిన మొత్తం పతకాలు ఎన్ని?
102.
41. ఆసియా యూత్ పారా గేమ్స్ 2025 యొక్క మస్కట్‌లి పేరు ఏమిటి?
ఫాక్సీ (Foxy).
42. ప్రపంచంలోనే అతిపెద్ద అవినీతి వ్యతిరేక సదస్సు COSP-11 ఎక్కడ జరిగింది?
దోహా, ఖతార్.
43. టేస్ట్ అట్లాస్ ప్రకారం ప్రపంచంలోని ఉత్తమ ఆహార నగరాల జాబితాలో ముంబై ర్యాంకు ఎంత?
5వ ర్యాంకు.
44. ప్రపంచంలోనే ఉత్తమ ఆహార నగరంగా మొదటి స్థానంలో నిలిచిన నగరం ఏది?
నేపుల్స్ (ఇటలీ).
45. హర్యానాలో కొత్తగా జిల్లా హోదా పొందిన పట్టణం ఏది?
హన్సి (Hansi).
46. సనాతన సంస్కృతి కీ అటల్ దృష్టి పుస్తక రచయిత ఎవరు?
వాసుదేవ్ దేవ్నాని.
47. 40 ఏళ్ల సేవ తర్వాత ఇటీవల డీకమిషన్ చేయబడిన జలాంతర్గామి ఏది?
INS సింధుఘోష్.
48. నేషనల్ మారిటైమ్ హెరిటేజ్ కాంప్లెక్స్ (NMHC) ఎక్కడ నిర్మితమవుతోంది?
లోథల్, గుజరాత్.
49. రాష్ట్ర ప్రేరణాస్థల్లో ఉన్న నాయకుల విగ్రహాల ఎత్తు ఎంత?
65 అడుగులు.
50. రాష్ట్ర ప్రేరణాస్థల్లోని మ్యూజియం ఏ ఆకారంలో ఉంది?
లోటస్ (తామర పువ్వు).

1. భారతదేశంలో ప్రతి సంవత్సరం సుపరిపాలన దినోత్సవం ఏ తేదీన జరుపుకుంటారు?
1) డిసెంబర్ 23 2) డిసెంబర్ 24
3) డిసెంబర్ 25 4) డిసెంబర్ 26
జవాబు: 3) డిసెంబర్ 25.
2. సుపరిపాలన దినోత్సవం 2025 యొక్క నేపథ్యం ఏమిటి?
1) ప్రశాసన్ గావ్ కీ ఓర్ (గ్రామాల వైపు పాలన)
2) డిజిటల్ జస్టిస్ 3) రైతుల సంక్షేమం
4) సురక్షిత విమానయానం
జవాబు: 1) ప్రశాసన్ గావ్ కీ ఓర్
3. ఇండియన్ కోస్ట్ గార్డ్ 26వ డైరెక్టర్ జనరల్ ఎవరు?
1) సమీర్ కుమార్ సిన్హా 2) సలీం అహ్మద్
3) పరమేష్ శివమణి 4) బాబు శంకరన్
జవాబు: 3) పరమేష్ శివమణి.
4. భారతదేశంలో ఎండుద్రాక్ష ఉత్పత్తిలో అగ్రస్థానంలో ఉన్న రాష్ట్రం ఏది?
1) గుజరాత్ 2) మహారాష్ట్ర
3) హర్యానా 4) ఉత్తరప్రదేశ్
జవాబు: 2) మహారాష్ట్ర.
5. ఇటీవల పరీక్షించిన K-4 సబ్మెరైన్ లాంచ్డ్ బాలిస్టిక్ మిసైల్ స్ట్రైక్ రేంజ్ ఎంత?
1) 2,500 కి.మీ 2) 3,500 కి.మీ
3) 5,000 కి.మీ 4) 1,500 కి.మీ
జవాబు: 2) 3,500 కి.మీ.
6. K-4 మిసైల్ను ఏ జలాంతర్గామి నుండి విజయవంతంగా పరీక్షించారు?
1) INS సింధుఘోష్ 2) INS అరిఘాత్
3) INS కౌండిన్య 4) INS విక్రాంత్
జవాబు: 2) INS అరిఘాత్
7. PM సూర్య ఘర్: ముఫ్త్ బిజిలీ యోజన కింద రూఫ్ టాప్ సోలార్ ఇన్స్టాలేషన్లలో ప్రథమ స్థానంలో ఉన్న రాష్ట్రం ఏది?
1) మహారాష్ట్ర 2) గుజరాత్
3) రాజస్థాన్ 4) కర్ణాటక
జవాబు: 2) గుజరాత్



N.Jagadeesh,
Content Writer
V. J. Study Circle

## రచనలకు ఆహ్వానం

పోటీ పరీక్షలకు అత్యుత్తమ మెటీరియల్, గైడెన్స్ అందిస్తూ 'ప్రజ్ఞ' విద్యార్థుల మన్ననలందుకుంది. 'ప్రజ్ఞ'ను మరింత ఉపయోగకరంగా తీర్చి దిద్దేందుకు అధ్యాపకులు, ఔత్సాహికుల నుంచి రచనలను (మెటీరియల్) ఆహ్వానిస్తున్నాం. ఏపీపీఎస్సీ , టీజీపీఎస్సీ, ఆర్ఆర్బీ, ఎస్ఎస్సి, బ్యాంక్, డీఎస్సీ తదితర పోటీ పరీక్షల మెటీరియల్‌ను సులభరీతిలో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా రాయగల అధ్యాపకులు మెటీరియల్‌ను 'ప్రజ్ఞ' ఇమెయిల్ (suryaapragna71@gmail.com)కు లేదా 7288890072 వాట్సప్ నెంబరుకు పంపవచ్చు. రచనతో పాటు ఫోటో, ఫోన్ నెంబర్, అడ్రస్ తదితర వివరాలను జత చేయాలి.

టెట్, డిఎస్సీ, గ్రూప్స్, ఏకలవ్య మోడల్ స్కూల్స్, పోలీస్ జాబ్స్ మొదలగు కాంపిటీటివ్ పోటీ పరీక్షలకు ఉపయోగం

# జనరల్ సైన్స్- జీవశాస్త్రం కంటెంట్

**మానవశరీరము -- అంతఃస్రావిక గ్రంథులు - అవి స్రవించే హార్మోనులు - వాటి యొక్క విధులు**

**1. హార్మోన్‌లకు సంబంధించి సరైన దానిని గుర్తించండి**
1. రసాయనిక పదార్థాలు
2. తక్కువ మొత్తములో ఉత్పత్తి అవుతాయి
3. అనేక జీవక్రియలను నియంత్రిస్తాయి
4. పై అన్నియూ

**2. రసాయనిక పదార్థాలను హార్మోన్లు అని నామకరణం చేసిన శాస్త్రవేత్త**
1. సాక్స్ 2. వెంట్
3. స్టెర్లింగ్ 4. హెూప్కిన్స్

**3. ప్రధాన గ్రంధి (master gland of the body) అని ఏ గ్రంధిని పిలుస్తారు**
1. కాలేయం 2. జీర్ణాశయం
3. క్లోమము 4. పిట్యూటరీ

**4. డయాబెటిస్ మెల్లిటస్ అనే వ్యాధి ఈ హార్మోన్ లోపము వలన సంభవిస్తుంది**
1. ఇన్సులిన్ 2. గ్లుకగాన్
3. వాసోప్రెస్సిన్ 4. అడ్రనిలిన్

**5. డయాబెటిస్ ఇన్సిపెడస్ అనే వ్యాధి ఈ క్రింది హార్మోన్ లోపము వలన సంభవిస్తుంది**
1. ఇన్సులిన్ 2. గ్లూకగాన్
3. వాసోప్రెషిన్ 4. అడ్రెనలిన్

**6. పోరాట పలాయన హార్మోన్ అని ఏ హార్మోన్ ను పిలుస్తారు**
1. అడ్రెనలిన్ 2. థైరాక్సిన్
3. పెరుగుదల హార్మోన్ 4. ప్రొజెస్టిరాన్

**7. మిశ్రమ గ్రంథి అని ఏ గ్రంధిని పిలుస్తారు**
1. కాలేయము 2. క్లోమము
3. పిట్యుటరీ 4. థైరాయిడ్

**8. ఈ క్రింది వాటిలో సరికాని జతను గుర్తించండి**
1. టెస్టోస్టిరాన్ – టెస్టిస్ 2. ప్రొజెస్టిరాన్ – అండాలు
3. వాసోప్రెషిన్ – పిట్యూటరీ
4. ఇన్సులిన్ – కాలేయము

**9. ఈ వాటిలో సరైన జతను గుర్తించండి**
1. థైరాక్సిన్ – థైరాయిడ్ 2. ప్రోలాక్టీన్ – పిట్యూటరీ
3. ఆక్సిటోసిన్ – పిట్యూటరీ 4. పై అన్నియు

**10. అయోడిన్ అనే మూలకం ఈ క్రింది హార్మోన్ ఉత్పత్తికి అవసరం**
1. అడ్రినలిన్ 2. థైరాక్సిన్
3. ఈస్ట్రోజెన్ 4. ప్రోలాక్టీన్

**11. వ్యక్తి యొక్క మానసిక, శారీరక పెరుగుదలకు ఉపయోగపడే హార్మోన్**
1. అడ్రినలిన్ 2. థైరాక్సిన్
3. ఈస్ట్రోజెన్ 4. ప్రోలాక్టీన్

**12. పురుషులలో ద్వితీయ లైంగిక లక్షణాలు వృద్ధి చెందడానికి ఉపయోగపడే హార్మోన్**
1. ప్రొజెస్టిరాన్ 2. ఈస్ట్రోజెన్
3. ఆక్సిటోసిన్ 4. టెస్టోస్టీరాన్

**13. మిక్సీడీమా, సింపుల్ గాయిటర్,క్రెటినిజం వ్యాధులు ఈ క్రింది హార్మోన్ లోపం వలన సంభవిస్తాయి**
1. అడ్రినలిన్ 2. థైరాక్సిన్
3. ఈస్ట్రోజెన్ 4. ప్రోలాక్టీన్

**14. స్త్రీలలో ద్వితీయ లైంగిక లక్షణాలకు సంబంధించిన హార్మోన్**
1. అడ్రెనలిన్ 2. థైరాక్సిన్
3. పెరుగుదల హార్మోన్ 4. ఈస్ట్రోజెన్

**15. స్త్రీలలో గర్భాశయ రక్షణ హార్మోన్ అని దేనిని పిలుస్తారు**
1. ప్రొజెస్టిరాన్ 2. ఈస్ట్రోజెన్
3. ఆక్సిటోసిన్ 4. టెస్టోస్టీరాన్

**16. ఉద్వేగ నియంత్రణలో పాల్గొనే హార్మోన్**
1. ప్రొజెస్టిరాన్ 2. ఆడ్రెనలిన్
3. ఆక్సిటోసిన్ 4. టెస్టోస్టీరాన్

**17. టెటాని అనే వ్యాధి ఈ క్రింది హార్మోన్ కి సంబందించినది**
1. థైరాక్సిన్ 2. పారథారామోన్
3. మెలనిన్ 4. ఆక్సిటోసిన్


**18. చర్మపు రంగుకు సంబంధించిన హార్మోన్**
1. థైరాక్సిన్ 2. పారథారామోన్
3. మెలనిన్ 4. ఆక్సిటోసిన్

**19. మరుగుజ్జు (dwarfism) అనునది ఈ క్రింది హార్మోన్ కు సంబంధించినది**
1. అడ్రెనలిన్ 2. థైరాక్సిన్
3. పెరుగుదల హార్మోన్ 4. ఈస్ట్రోజెన్

**20. గ్లైకోజెన్‌ను గ్లూకోజ్ గా మార్చే హార్మోన్**
1. ఇన్సులిన్ 2. గ్లూకగాన్
3. వాసోప్రెషిన్ 4. అడ్రెనలిన్

**21. ఈ క్రింది వాటిలో హెటెరోక్రైన్ గ్రంధులను గుర్తించండి**
1. థైరాయిడ్ , టెస్టిస్ 2. ఫాంక్రియాస్ ,లివర్
3. పిటిట్యూటరీ, ఫాంక్రీయాస్
4. పాంక్రీయాస్, టెస్టిస్

**22. ఈ క్రింది వాటిలో హెూలోక్రైన్ గ్రంధులను గుర్తించండి**
1. థైరాయిడ్, అడ్రనలిన్ 2. ఫాంక్రీయాస్ ,లివర్
3. పిటిట్యూటరీ, ఫాంక్రీయాస్




4. పాంక్రీయాస్ , టెస్టిస్

**23. ఈ క్రింది వాటిలో సరైన వ్యాఖ్యని గుర్తించండి**
1. పిటిట్యూటరీ గ్రంధి– పెరుగుదల హార్మోన్ , ప్రోలాక్టిన్, ఫాలికిల్ స్టిములేటింగ్ హార్మోన్ ,లూటినైజింగ్ హార్మోన్, థైరాయిడ్ స్టిములేటింగ్ హార్మోన్ , అడ్రినో కార్టికో ట్రోఫిక్ హార్మోన్,మెలనోసైట్ స్టిములేటింగ్ హార్మోన్, టెస్టోస్టెరోన్ , వాసోప్రెస్సిన్
2. పిటిట్యూటరీ గ్రంధి– పెరుగుదల హార్మోన్, ప్రోలా క్టీన్, ఫాలికిల్ స్టిములేటింగ్ హార్మోన్ , లూటినైజింగ్ హార్మోన్, థైరాయిడ్ స్టిములేటింగ్ హార్మోన్ ,అడ్రినో కార్టికో ట్రోఫిక్ హార్మోన్,మెలనోసైట్ స్టిములేటింగ్ హార్మోన్ , ఆక్సిటోసిన్ , వాసోప్రెస్సిన్
3. పిటిట్యూటరీ గ్రంధి –పెరుగుదల హార్మోన్ ,ప్రోలాక్టిన్, ఫాలికిల్ స్టిములేటింగ్ హార్మోన్ ,లూటినైజింగ్ హార్మోన్, థైరాయిడ్ స్టిములేటింగ్ హార్మోన్ ,అడ్రినో కార్టికో ట్రోఫిక్ హార్మోన్,మెలనోసైట్ స్టిములేటింగ్ హార్మోన్ , థైరాక్సిన్ , వాసోప్రెస్సిన్
4. పిటిట్యూటరీ గ్రంధి – పెరుగుదల హార్మోన్ , ప్రోలాక్టిన్, ఫాలికిల్ స్టిములేటింగ్ హార్మోన్ ,లూటినైజింగ్ హార్మోన్, థైరాయిడ్ స్టిములేటింగ్ హార్మోన్ , అడ్రినో కార్టికో ట్రోఫిక్ హార్మోన్,మెలనోసైట్ స్టిములేటింగ్ హార్మోన్ , గ్రెలిన్ , వాసోప్రెస్సిన్

**24. మెలటోనిన్ హార్మోన్ ని స్రవించునది**
1. పిట్యూటరీ గ్రంధి 2. థైమస్ గ్రంధి.
3. థైరాయిడ్ గ్రంధి 4. పీనియల్ గ్రంధి

**25. ఈ క్రింది వాటిలో సరికాని వ్యాఖ్యని గుర్తించండి**
1. పిట్యూటరీ గ్రంధి– సీమాండ్స్ డిసీజ్ , జైగంటిసమ్, ఆక్రోమేగాలి
2. థైరాయిడ్ గ్రంధి– గ్రేవ్స్ డిసీస్, సాధారణ గాయిటర్ , క్రెటినిజం
3. పారాథైరాయిడ్ గ్రంధి – టెటానస్ , టెటాని
4. అడ్రనిలిన్ గ్రంధి– అడిసన్స్ డిసీజ్, కుష్సింగ్ సిండ్రోమ్

**26. యూనుకోయిడిజం అనే డిసార్డర్ ఈ క్రింది హార్మోన్ లోపం వలన సంభవిస్తుంది**
1. ఈస్ట్రోజన్ 2. ప్రొజెస్టిరాన్
3. టెస్టోస్టీరాన్ 4. ప్రోలాక్టిన్

**27. ఫీడ్‌బ్యాక్ మెకానిజమ్ నకు సరి అయిన వాక్యం**
1. హెూమియోస్టాసిస్ ని నిర్వహించడమ్
2. మార్పును ప్రతిఘటిస్తుంది
3. మార్పును విస్తరిస్తుంది 4. పై అన్నియూ

**28. కాల్సిటోనిన్ అనే హార్మోన్ ని స్రవించునది**
1. ఆడ్రెనలిన్ గ్రంధి 2. క్లోమము
3. పిట్యుటరీ గ్రంధి 4. థైరాయిడ్ గ్రంధి

**29. "ప్రేమ హార్మోన్" లేక 'పురిటి నొప్పులకు ' దారితీసే హార్మోన్**
1. ప్రొజెస్టెరాన్ 2. ఆక్సిటోసిన్
3. ఈస్ట్రోజెన్ 4. టెస్టోస్టీరాన్

**30. రుతు చక్రం మరియు గర్భధారణ సమయము లో ఉపగపడే హార్మోన్**
1. ప్రొజెస్టెరాన్ 2. ఆక్సిటోసిన్
3. ఈస్ట్రోజెన్ 4. టెస్టోస్టీరాన్

**31. రోగ నిరోధక వ్యవస్థని పెంచే హార్మోన్**
1. థైమోసిన్ 2. థైరాక్సిన్
3. ఇన్సులిన్ 4. పెన్సిలిన్

**32. స్లీప్ – వేక్ సైకిల్ ని నిర్వహించే హెూర్మోన్**
1. మెలనిన్ 2. మెలోటోనిన్
3. థైమోసిన్ 4. థైరాక్సిన్

**33. ఆధార జీవక్రియ రేట్ ను (BMR ) నియంత్రించే హార్మోన్**
1. మెలనిన్ 2. మెలోటోనిన్
3. థైమోసిన్ 4. థైరాక్సిన్

**34. మొట్ట మొదట గుర్తించిన హార్మోన్**
1. సెక్రెటిన్ 2. ప్రొజెస్టిరాన్
3. టెస్టోస్టీరాన్ 4. ప్రోలాక్టిన్

**35. అంత్ర స్రావిక గ్రంథుల 'మాస్టర్ కంట్రోల్ సెంటర్ ' అననునది ఏది**
1. ఎపిథలామస్ 2. హైపోథలామస్
3. పిట్యుటరీ 4. థైరాయిడ్

**36. ఆల్ఫా,బీటా,డెల్టా కణాలను కలిగి వుండే అవయవం**
1. కాలేయము 2. క్లోమము
3. పిట్యుటరీ 4. థైరాయిడ్

**37. హార్మోన్‌లు అనేవి**
1. అమైనో యాసిడ్ ఉత్పన్నాలు
2. పెప్టైడ్స్ , ప్రోటీన్స్ ఉత్పన్నాలు
3. కొలెస్ట్రాల్ ఉత్పన్నాలు 4. పై అన్నియూ

**38. నీరు మరియు బైకార్బొనేట్ ద్రావకం లో సహాయపడే హార్మోన్**
1. సెక్రెటిన్ 2. ప్రొజెస్టిరాన్
3. టెస్టోస్టీరాన్ 4. ప్రోలాక్టిన్

**39. హైడ్రోక్లోరిక్ ఆమ్లం మరియు పెప్సినోజన్ స్రావకం లో సహాయపడే హార్మోన్**
1. సెక్రెటిన్ 2. గాస్ట్రిన్
3. కొలిసిస్టోకైనిన్ 4. మెలటోనిన్

**40. హషిమోటోవ్యాధి ఏ గ్రంధి కి సంబందించినది**
1. కాలేయము 2. క్లోమము
3. పిట్యుటరీ 4. థైరాయిడ్

**41. ఇన్సులిన్ ను మొదటగా తయారు చేసినది**
1. స్టెర్లింగ్ 2. సాంగేర్
3. బెంటింగ్ & బెస్ట్ 4. లాంగెర్హాన్స్

**42. ఈ క్రింది వాటిలో సరికాని వాక్యాన్ని గుర్తించండి**
1. అడ్రనీలిన్ – ఎమర్జెన్సీహార్మోన్
2. ప్రోలాక్టీన్ – మిల్క్ ఎజేక్టింగ్ హార్మోన్
3. వాసోప్రెస్సిన్ – యాంటీ డియూరిటిక్ హార్మోన్
4. థైరాక్సిన్ –ఫ్లైట్ మరియు ఫైట్ హార్మోన్

**43. అతి పెద్ద అంతస్రావిక గ్రంథి**
1. కాలేయము 2. క్లోమము
3. పిట్యుటరీ 4. థైరాయిడ్

**44. అతి చిన్న అంతస్రావిక గ్రంథి**
1. కాలేయము 2. క్లోమము
3. పిట్యుటరీ 4. థైరాయిడ్

**45. ఎక్కువ మొత్తంలో హార్మోన్ ను నిల్వ చేసుకునే గ్రంథి**
1. కాలేయము 2. క్లోమము
3. పిట్యుటరీ 4. థైరాయిడ్

**46. కాల్షియమ్ మరియు పాస్పేట్ స్థాయిలను నియంత్రించే హార్మోన్**
1. ఆల్డోస్టెరాన్ 2. కార్టిసోల్
3. పారాథార్మోన్ 4. థైరాక్సిన్

**47. బయోలాజికల్ క్లాక్ మరియు సర్కాడియన్ రిథమ్స్ ను నిర్వహించే గ్రంథి**
1. పిట్యూటరీ గ్రంధి 2. థైమస్ గ్రంధి.
3. థైరాయిడ్ గ్రంధి 4. పీనియల్ గ్రంధి

**48. ప్రేకోసియస్ ప్యూబర్టీ అనగా**
1. స్త్రీలలో 9 సంవత్సరాల తరువాత అండాలు . మరియు పురుషులలో 10 సంవత్సరాల తరువాత శుక్రకణాలు వృధి చెందడం
2. స్త్రీలలో 9 సంవత్సరాల ముందుగా అండాలు మరియు పురుషుల లో 10 సంవత్సరాల తరువాత శుక్రకణాలు వృధి చెందడం
3. స్త్రీలలో 9సంవత్సరాల తరువాత అండాలు, పురుష లలో 10 సంవత్సరాల ముందుగా శు క్రకణాలు వృధి చెందడం
4. స్త్రీల లో 9 సంవత్సరాల కంటే ముందుగా అండాలు మరియు పురుషుల లో 10 సంవత్సరాల కంటే ముందుగా శుక్రకణాలు వృధి చెందడం

**49. లీడింగ్ కణాలును కలిగి ఉండునది**
1. అండాలు 2. ముస్కాలు
3. థైరాయిడ్ 4. లివర్

**50. మెటర్నిటీ హార్మోన్**
1. సెక్రెటిన్ 2. ప్రొజెస్టిరాన్
3. టెస్టోస్టీరాన్ 4. ప్రోలాక్టిన్

**జవాబులు**

(1)4 (2) 3 (3) 4 (4) 1 (5) 3 (6) 1 (7) 2 (8)4 (9) 4 (10) 2 (11) 2 (12) 4 (13) 2 (14)4 (15) 1 (16) 2 (17) 2 (18) 3 (19) 3 (20) 2 (21)4 (22)1 (23) 2 (24)4 (25) 3 (26) 3 (27)4 (28) 4 (29)2 (30)1 (31)1 (32) 2 (33) 4 (34)1 (35)2 (36) 2 (37)4 (38) 1 (39) 2 (40) 4 (41) 3 (42) 4 (43) 4 (44)3 (45) 4 (46) 3 (47) 4 (48) 4 (49) 2 (50) 4


అనుకలి రాముడు
M.A, MSc, B.Ed.
సీనియర్ ఫ్యాకల్టీ
వనపర్తి.




APPSC,TGPSC
UPSC CIVIL SERVICES
EXAMS SPECIAL

# ప్రజాస్వామ్య వికేంద్రీకరణ - పంచాయతీరాజ్ వ్యవస్థ

## (Democratic decentralization - Panchayat Raj System)

**జాతిపిత మహాత్మాగాంధీ అభిప్రాయపడినట్లు భారతదేశం గ్రామాల్లోనే నివసిస్తున్నది. కాబట్టి గ్రామ స్వరాజ్యం నెలకొనాలంటే అట్టడుగు స్థాయిలోని ప్రజాస్వామ్యంలో స్థానిక ప్రజల భాగస్వామ్యం తప్పనిసరి. మన దేశంలో ప్రాచీన కాలం నుండే గ్రామ స్థాయిలో ప్రజాస్వామ్య రాజకీయ వ్యవస్థ కొనసాగుతున్నదని చెప్పవచ్చు.**

కౌటుల్యుని అర్థ శాస్త్రంలో గ్రామాధికారుల గురించి, మెగస్తనీస్ ఇండికాలో పాటలీపుత్ర నగర పాలన గురించి పేర్కొన్నారు చోళులు స్థానిక స్వపరిపాలనకు పెద్దపీట వేశారు. బ్రిటిష్ వలస పాలన కాలంలో రిప్పన్ స్థానిక ప్రభుత్వాల ఏర్పాటుకు కృషి చేశాడు. అనంతరం భారత ప్రభుత్వం కూడా స్థానిక ప్రభుత్వాలకు సంబంధించి రాజ్యాంగంలో నిబంధన 40 ప్రకారం గ్రామ పంచాయితీల ఏర్పాటుకు అవకాశం కల్పించింది.

గ్రామీణాభివ ృద్ధి ద్వారానే భారతదేశం అభివ ృద్ధి సాధ్యమవుతుందన్న ఉద్దేశ్యంతో 1952లో సాముదాయక అభివృద్ధి కార్యక్రమాన్ని (CDP), 1953లో జాతీయ విస్తరణ కార్యక్రమాన్ని (NES)ప్రారంభించి వాటి అమలు తీరును పరిశీలించి స్థానిక ప్రభుత్వాల ఏర్పాటుకు సంబంధించిన సూచనలు చేయడానికి గాను బల్వంతరాయ్ మెహతా కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటి సిఫార్సుల మేరకు దేశంలో మూడంచెల పంచాయితీ రాజ్ వ్యవస్థను నెలకొల్పడం జరిగింది. అనంతరం జనతా ప్రభుత్వం అశోక్ మెహతా కమిటీని ఏర్పాటుచేసి స్థానిక ప్రభుత్వాల ఏర్పాటుకు గల మరిన్ని సూచనలను తీసుకోవడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం 1980వ దశకంలో అనేక కమిటీలను, కమిషన్లను వేసి పంచాయితీ రాజ్ వ్యవస్థలోని లోపాలను తెలుసుకొని వాటిని పరిష్కరించే ప్రయత్నం చేసింది. చివరకు 1993లో 73 వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా పంచాయితీరాజ్ వ్యవస్థకు రాజ్యాంగ బద్ధతను కల్పించడం జరిగింది.

పంచాయితీరాజ్ వ్యవస్థ నిజమైన ప్రజాస్వామ్య వికేంద్రీకరణకు ప్రతీక, ప్రజాస్వామ్యంలో ప్రజలే పాలకులు కాబట్టి భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ప్రజల వల్ల, ప్రజల కొరకు, ప్రజల చేత ఏర్పాటు చేయబడ్డ స్థానిక ప్రభుత్వాలు ప్రజా చైతన్యానికి నిదర్శనం అని చెప్పవచ్చు. అయితే వాస్తవంలో మాత్రం పంచాయితీరాజ్ వ్యవస్థలోని వివిధ స్థాయిలకు సమాంతరంగా మరికొన్ని సంస్థలు కొనసాగడం వల్ల పంచాయితీరాజ్ వ్యవస్థల యొక్క లక్ష్యాలు హరించి వేయబడుతున్నాయని ప్రజాస్వామ్య బద్ధంగా ప్రజల చేత ఎన్నికైన స్థానిక ప్రభుత్వాలు చేసే పనులను ఈ సమాంతర వ్యవస్థలు చేయడం వల్ల వాటి మధ్య అధికారం, నిధులు, ఆధిపత్యం వంటి అనేక అంశాలలో ఘర్షణ నెలకొని స్థానిక ప్రాంత అభివృద్ధికి విఘాతం కలిగే ప్రమాదముందని స్థానిక ప్రతినిధులు తరచూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మూడంచెల పంచాయితీరాజ్ వ్యవస్థలో జిల్లా స్థాయిలో జిల్లా పరిషత్తు, మండల స్థాయిలో మండల పరిషత్, గ్రామ స్థాయిలో గ్రామ పంచాయితీ వ్యవస్థలు ఏర్పాటు చేయబడ్డాయి.

ప్రతి స్థాయిలో అధికారాలు, విధుల పరంగా స్పష్టమైన విభజన ఉండటమే కాకుండా వాటి మధ్య సమన్వయ యంత్రాంగాన్ని కూడా 73 వ సవరణ చట్టంలో పేర్కొనబడటం వల్ల వీటి మధ్య ఎలాంటి ఘర్షణ లేదు. నిజానికి మన దేశంలో 73వ రాజ్యాంగ సవరణ రావడానికి ముందు నుండే కొన్ని సమాంతర సంస్థలు కొనసాగుతున్నాయి. ఉదా. ఉమ్మడి అటవీ యాజమాన్య సంస్థ, నీటి వినియోగదారుల సమూహం. అయితే ఈ సవరణ అనంతరం అనేక రాష్ట్రాలలో విభిన్న రకాల సమాంతర సంస్థలు ఏర్పాటు కాబడ్డాయి.

ఉదా. కేరళలో ఎక్స్పర్ట్ కమిటీలు, హిమాచల్ ప్రదేశ్లో విజిలెన్స్ కమిటీలు, హర్యానాలో గ్రామ వికాస సమితి, ఉత్తర ప్రదేశ్లో సైట్ ఇంప్లిమెంటేషన్ కమిటీలు, రాజస్థాన్లో వాటర్షెడ్ కమిటీలు, ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణాలో జన్మభూమి, స్వయం సహాయక బృందాలు, వెలుగు కార్యక్రమం, మహిళా సమాఖ్యలు, సాగునీటి సంఘాలు, సహకార సంఘాలు, యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు అనేకం ఏర్పడి పంచాయితీ రాజ్ వ్యవస్థకు సమాంతరంగా కొనసాగుతున్నాయి.

కేంద్ర ప్రభుత్వం రూపొందించిన 73 వ రాజ్యాంగ సవరణ చట్టంలో పంచాయితీలకు 29 అంశాలను నిర్ధారించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా ఈ అంశాలను యథాతథంగా అమలుచేసేందుకు ప్రత్యేక



చట్టాన్ని రూపొందించి అమలు చేయడం జరుగుతున్నది. మన రాష్ట్రంలో పంచాయితీరాజ్ వ్యవస్థ సామాన్య ప్రజలు రాజకీయాలలో క్రియాశీలకంగా పాల్గొనేందుకు ఒక బలమైన సాధనంగా ఉపయోగపడుతున్నది. మహిళలు, షెడ్యూల్డ్ కులాల, తెగలు, వెనుకబడిన తరగతులకు చట్టబద్ధంగా రాజకీయ ప్రవేశాన్ని కల్పించినందువల్ల ఈ వర్గాల సమస్యలు చాలా వరకు పరిష్కరించబడుతున్నాయి.

పంచాయితీరాజ్ వ్యవస్థలు స్థానిక పంచాయితీ సమస్యల, పరిష్కారం మొదలు శాశ్వత అభివృద్ధి కార్యక్రమాల వరకు ప్రజల యొక్క అవసరాలను తీర్చడానికి దోహదపడుతున్నాయి. అయితే మన రాష్ట్రంలో ప్రతి దశలోను స్థానిక ప్రభుత్వాలకు సమాంతరంగా మరికొన్ని సంస్థలు ప్రభుత్వంచే నెలకొల్పబడి స్థానిక సంస్థల అధికారాలను హరించి వేస్తున్నాయన్న విమర్శనను కూడా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది.

జిల్లా స్థాయిలో జిల్లా ప్రజాపరిషత్ క్రియాశీల సంస్థ కాని రాష్ట్ర ప్రభుత్వం దీనికి సమాంతరంగా జిల్లా నీటి యాజమాన్య సంస్థ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ వంటి సంస్థలను పాలన సౌలభ్యం కోసం ఏర్పాటు చేసుకున్నది. కాని వాస్తవంలో ఈ సంస్థలు జిల్లా పరిషత్ అధికారాలను లాగేసుకున్నాయి. జిల్లా పరిషత్ ద్వారా అమలు చేయాల్సిన కార్యక్రమాలను ఈ ఏజెన్సీలు అమలు చేస్తున్నాయి. కేంద్రం నుండి, ప్రపంచ బ్యాంకు వంటి అంతర్జాతీయ సంస్థల నుండి గ్రామీణాభివ ృద్ధికి గాను వచ్చే నిధులను నేరుగా ఈ ఏజెన్సీలకు పంపడం, ఇందులో పూర్తిగా ప్రభుత్వ అధికారులు మాత్రమే ఉండటం వల్ల ప్రజల అవసరాలు, సమస్యల తీవ్రతను చెప్పే ప్రజా ప్రాతినిధ్యం లేనందున అధికారులు తమ విచక్షణ ఆధారంగా నిధులను ఖర్చు చేయడం జరుగుతున్నది.

రాష్ట్రంలో మొదట పంచాయితీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి రెండూ ఒకే మంత్రిత్వ శాఖ పరిధిలో ఉండేవి. అందువల్ల గ్రామీణాభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాలను పంచాయితీరాజ్ వ్యవస్థ అమలు చేసేది. కాని వివిధ కారణాల వల్ల గ్రామీణాభివృద్ధి విభాగాన్ని పంచాయితీరాజ్ నుంచి వేరుచేసి ప్రత్యేక మంత్రిత్వ శాఖను, అధికార యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఫలితంగా పంచాయితీరాజ్ వ్యవస్థ రాజకీయ అలంకరణగా ఉంది. నిధులు లేకపోవడం వల్ల అభివృద్ధి కార్యక్రమాలు కుంటుబడుతున్నాయి. గ్రామీణ పేదరిక నిర్మూలన లక్ష్యంగా రూపొందించిన ఇందిరా క్రాంతి పథకం. సాంఘీక భద్రతను చేకూర్చే పెన్షన్లు వంటివి పంచాయితీరాజ్ పరిధిలో లేకపోవడం శోచనీయం. ఎంపిల్యాడ్స్ వంటి పథకాలు కూడా జిల్లా కలెక్టర్ పరిధిలోనే ఉండడం వంటి అనేక అంశాలను పరిశీలిస్తే జిల్లా స్థాయిలోనే పంచాయితీరాజ్ పాలనను అభివృద్ధి కార్యక్రమాలను వేరుచేసినట్లు కనిపిస్తున్నది.

మండల స్థాయిలో నిజానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి పంచాయితీరాజ్ వ్యవస్థలో మండల పరిషత్ ఎగ్జిక్యూటివ్ అధికారి అయినప్పటికి మండల పరిషత్ అధ్యక్షుడు ప్రతి కార్యక్రమాన్ని పర్యవేక్షించవచ్చు. ప్రభుత్వం మండల స్థాయిలో ఒక రాజకీయ వ్యవస్థను, ప్రభుత్వం యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడం మంచి పరిణామమే అయినప్పటికీ ఇదే స్థాయిలో సమాంతరంగా మరికొన్ని సంస్థలను కూడా ఏర్పాటు చేయడం వల్ల మండల పరిషత్ అధికారాలు తగ్గిపోయాయి. ఉదా. ఇందిరా క్రాంతి పథకం అమలుకు గాను మండల స్థాయిలో మండల కో-ఆర్డినేటర్ నియామకం, మండల సమాఖ్యలు, మహిళా సమాఖ్యలు, వికలాంగుల సమాఖ్యల ఏర్పాటు వంటివి పంచాయితీరాజ్ వ్యవస్థ పరిధిలో లేవు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ యొక్క కార్యక్రమాలను మండల, గ్రామ స్థాయిలో అమలు చేయడానికి కాంట్రాక్టు ప్రాతిపదికన ఏర్పాటు చేసిన యంత్రాంగం ఉండటం, ప్రభుత్వ ధనానికి ఎంత వరకు జవాబుదారితనం ఉన్నట్లని స్థానిక ప్రతినిధులు ఆరోపిస్తున్నారు.

నిర్ణీత కాలంలో ఎన్నికలు జరగకపోవడం వల్ల స్థానిక సంస్థలు ప్రభుత్వ ప్రత్యేక అధికారుల పాలనలో కొనసాగడం మరో సమస్య. పంచాయితీరాజ్ చట్టం ప్రకారం ప్రతి 5 సం.లకు ఒకసారి ఎన్నికలు తప్పనిసరిగా జరగాలి. కాని ఈ నిబంధనకు విరుద్ధంగా వివిధ కారణాల వల్ల ప్రత్యేక అధికారుల పాలనను కొనసాగిస్తుండటం వల్ల ప్రజాస్వామ్య వికేంద్రికరణ పై విమర్శలు తలెత్తు తున్నాయి. ప్రజా ప్రతినిధులు లేకపోవడం వల్ల స్థానిక సంస్థలు బలహీనపడుతున్నాయి. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళే నాయకత్వం లేకపోవడం, అధికారులు పని ఒత్తిడి వల్ల గ్రామాల్లో తిరిగి వారి సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించలేకపోతున్నారన్న విమర్శ కూడా కలదు.

పంచాయితీరాజ్కు సమాంతరంగా వున్న సంస్థలు నిజానికి మొత్తం ప్రజలకు ప్రాతినిధ్యం వహించవు. ఉదా. సాగునీటి సంఘాలు సాగునీటి సమస్యను మాత్రమే పరిగణనలోకి తీసుకుంటాయి. అదేవిధంగా స్వయం సహాయక బృందాలు మహిళలకు మాత్రమే అవకాశాన్ని కల్పించడం, మరికొన్ని సంస్థలు కొంతకాలం మాత్రమే కొనసాగడం, ప్రభుత్వాలు మారినప్పుడల్లా ఈ సంస్థలు మారడం, సరైన నియంత్రణ, పర్యవేక్షణ లేకపోవడం వల్ల జవాబుదారీతనం బాధ్యత లేకపోవడం, నిధుల కొరత వంటి కారణాల వల్ల ఈ సమాంతర సంస్థలు పంచాయితీరాజ్ వ్యవస్థకు ప్రత్యామ్నాయం అని ఖచ్చితంగా చెప్పలేం. అందువల్ల ప్రభుత్వం పంచాయితీరాజ్ వ్యవస్థను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇదే సమయంలో సమాంతర సంస్థలకు కూడా అభివ ృద్ధిలో భాగస్వామ్యం కల్పించడం శుభపరిణామమే అని చెప్పవచ్చు.

1. ఉదా. వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని అనంతరం గ్రామ పంచాయితీలో మహిళా స్వయం సహాయక బ ృందాలు, గ్రామ సర్పంచ్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన తాగునీటి శుద్ధి ప్లాంట్ విజయవంతమైంది.
2. వరంగల్ జిల్లా గీసుగొండ మండలం గంగదేవిపల్లి దేశంలో పంచాయితీరాజ్ వ్యవస్థకు మార్గదర్శకంగా ఉంది. ఈ గ్రామ అభివృద్ధిలో గ్రామపంచాయితీ వ్యవస్థ, గ్రామంలోని అనేక సంఘాలు ఉమ్మడిగా పాల్గొంటున్నాయి.
3. అనంతపురం జిల్లా నల్లమడ మండలంలోని చిన్న రామన్నగిరి పల్లెలో నీటి వినియోగదారుల సంఘం మరియు గ్రామ పంచాయితీ సంయుక్తంగా సాగునీటి అభివృద్ధిలో భాగస్వాములయ్యాయి.

పంచాయితీ రాజ్ భావన ఒక మహోన్నత ఆశయ సాధనకు ఉద్దేశించింది. గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు, గ్రామ స్వరాజ్యం సాధించినప్పుడే నిజమైన ప్రజాస్వామ్యం కనపడుతుంది. అయితే పంచాయితీరాజ్ వ్యవస్థలోని లోపాలను సంస్కరించి నూతన విధానాలను ప్రవేశపెట్టి ప్రజల సమస్యలకు పరిష్కారాలను చూపాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉంది. దీనికి గాను అవసరమయితే ఇతర సంస్థల సహకారం తీసుకోవడం మంచిదే కాని ఈ సంస్థలు మన ప్రజాస్వామ్య ప్రతిబింబమైన స్థానిక సంస్థలను నిర్వీర్యం చేయకుండా తగిన జాగ్రత్తలు తీసుకొని ప్రభుత్వం, ప్రజాసంఘాలు ప్రజలు సంయుక్తంగా గ్రామీణాభివ ృద్ధిలో పాలు పంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పవచ్చు.



Dr. P. Harish,
Director
Perfect Academy,
Hyderabad.

# డియస్సీ గ్రూప్-1, గ్రూప్-2 జె.ఎల్., జాగ్రఫీ




### జనగణన

- జనగణన తొలి విడతకు రంగం సిద్ధం అయింది. 2026 ఏప్రిల్ నుండి సెప్టెంబరు వరకు దేశంలోని ఇళ్ళ వివరాలను సేకరించనున్నారు.దీనినే గృహాల లిస్టింగ్ గణన ప్రక్రియ అంటారు.
- భారతదేశ రిజిస్ట్రార్ జనరల్ & సెన్సస్ కమిషనర్‌గా 2026 సంవత్సరానికి గాను మృత్యుంజయ్ కుమార్ నారాయణ్ నియమింపబడ్డారు.
- భారతదేశంలో మొదటి వన్యప్రాణుల సురక్షిత రహదారిగా ఎన్.హెచ్.45గా పరిగణింపబడుతుంది.
- ఈ రహదారి మధ్యప్రదేశ్ రాష్ట్రం గుండా 11.96 కి.మీ.చే పోవుచున్నది.
- ఈ ఎన్‌హెచ్ 45 రహదారి జబల్‌పూర్-భోపాల్ నగరాలను కలుపుచున్నది.
- ఈ రహదారి వీరాంగన దుర్గావతి టైగర్ రిజర్వ్ మరియు నౌరాదేహి అభయారణ్యం (మధ్యప్రదేశ్) గుండా పోవుచున్నది.
- సుప్రీంకోర్టు-ఇటీవల ఆరావళి పర్వతాలకు సంబంధించి ఒక ఏకరీతి నిర్వచనాన్ని ఆమోదించినది. దీని ప్రకారం భూమి మట్టం నుండి 100 మీటర్లు లేదా అంతకంటే ఎక్కువ ఎత్తు ఉన్న ప్రాంతాలను మాత్రమే ఆరావళి పర్వతాలుగా పరిగణిస్తారు.
- 100 మీ. నిబంధన వల్ల దాదాపు 90% ఆరావళి ప్రాంతం రక్షణ కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన.
- 2025 డిసెంబరు 24 : ఆరావళి ప్రాంతాల్లో ఎటువంటి మైనింగ్ లీజులను మంజూరు చేయవద్దని కేంద్ర పర్యావరణ మంత్రిత్వశాఖ రాష్ట్రాలను ఆదేశించింది.
- గ్రీన్ వాల్ ప్రాజెక్ట్ : థార్ ఎడారి విస్తరించకుండా అడ్డుకోవటానికి 1400 కి.మీ. పొడవైన ఆరావళి గ్రీన్‌వాల్ ప్రాజెక్ట్‌ను ప్రభుత్వం వేగవంతం చేస్తుంది.

39 జిల్లాలు, ఢిల్లీ, హర్యానా, రాజస్థాన్, గుజరాత్. 1.44 లక్షల నుండి 1.47 లక్షల చ.కి.మీ.

### నమూనా ప్రశ్నలు

**1. 2026 సంవత్సరానికి భారతదేశ రిజిస్ట్రార్ జనరల్ & సెన్సస్ కమిషనర్‌గా ఎవరు నియమింపబడ్డారు?**
1. సి. చంద్రమౌళి నారాయణ్
2. మృత్యుంజయ్ కుమార్ నారాయణ్
3. సి. అజయ్ కుమార్ నారాయణ్
4. వి. స్వాతి వాసువేదన్




**2. 2026 సంవత్సరానికి జనగణన తొలివిడతకు ఎప్పటినుండి ప్రారంభించనున్నారు?**
1. ఏప్రిల్ నుండి సెప్టెంబరు
2. మార్చి నుండి ఆగష్టు
3. మే నుండి అక్టోబరు
4. జూన్ నుండి నవంబరు

**3. 2026 సంవత్సరానికి జనగణన తొలివిడతను ఏ ప్రక్రియ పేరుతో పిలుస్తున్నారు?**
1. రాజీవ్ గృహాల లిస్టింగ్ గణన ప్రక్రియ
2. అటల్ గృహాల లిస్టింగ్ గణన ప్రక్రియ
3. గృహాల లిస్టింగ్ గణన ప్రక్రియ
4. లిస్టింగ్ గణన ప్రక్రియ

**4. భారతదేసంలో మొదటి వన్యప్రాణుల సురక్షిత రహదారిగా ఏ రహదారిని గుర్తించారు?**
1. ఎన్‌హెచ్ 44  2. ఎన్‌హెచ్ 63
3. ఎన్‌హెచ్ 16  4. ఎన్‌హెచ్ 45

**5. క్రింది వానిలో జబల్‌పూర్-భోపాల్ నగరాలను కలుపుతున్న జాతీయ రహదారి ఏది?**
1. ఎన్‌హెచ్ 44  2. ఎన్‌హెచ్ 63
3. ఎన్‌హెచ్ 45  4. ఎన్‌హెచ్ 16

**6. ఇటీవల అంశాలలోకి వచ్చిన సంతాలి భాషను ఏ రాష్ట్రంలో మాట్లాడుతారు?**
ఎ. బీహార్  బి. జార్ఖండ్
సి. ఒడిశ్శా  డి. పశ్చిమబెంగాల్
1. ఎ మరియు బి
2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి
4. ఎ, బి, సి, డి

**7. క్రింది వానిలో సరైన అంశాలను గుర్తించండి?**
ఎ. వీంరాంగన దుర్గావతి టైగర్ రిజర్వు గుండా ఎన్‌హెచ్ 45 రహదారి పోవుచున్నది.
బి. ఎన్‌హెచ్ 45 యొక్క దూరం 11.96 కి.మీ.
సి. ఎన్‌హెచ్ 45 మధ్యప్రదేశ్ గుండా పోవుచున్నది.
డి. ఎన్‌హెచ్ 45 నౌరాదేహి అభయారణ్యం గుండా పోవుచున్నది.
1. ఎ మరియు బి  2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి  4. ఎ,బి,సి, డి

**8. ఇటీవల సుప్రీంకోర్టు ఆరావళి పర్వతాలకు సంబంధించి ఏమని నిర్వచనం ఇచ్చింది?**
1. భూమి మట్టం నుండి 100 మీ. లేదా అంతకంటే ఎక్కువ
2. భూమి మట్టం నుండి 100 మీ. లేదా అంతకంటే తక్కువ
3. భూమి మట్టం నుండి 500 మీ. లేదా అంతకంటే ఎక్కువ
4. భూమి మట్టం నుండి 300 మీ. లేదా అంతకంటే ఎక్కువ

**9. ఆరావళి పర్వతాలు ఏయే రాష్ట్రాలలో విస్తరించి ఉన్నాయి?**
ఎ. ఢిల్లీ  బి. హర్యాణా
సి. రాజస్థాన్  డి. గుజరాత్
1. ఎ మరియు బి  2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి  4. ఎ,బి,సి, డి

**10. ఆరావళి గ్రీన్‌వాల్ ప్రాజెక్టు క్రింది వానిలో దేనిని సూచిస్తుంది?**
1. ఆరావళిలో మైనింగ్ అడ్డుకోవటానికి
2. థార్ ఎడారి విస్తరించకుండా అడ్డుకోవటానికి
3. ఆరావళి పర్వతాలు విస్తరించకుండా అడ్డుకోవటానికి
4. ఆరావళి అడవులలో మంటలు విస్తరించకుండా అడ్డుకోవటానికి

**జవాబులు :**
1)2, 2)1, 3)3, 4)4, 5)3, 6)4, 7)4, 8)1, 9)4, 10)2.



**పాదం సుధాకర్**
ఫ్యాకల్టీ:9849972622

# SSC, RRB, PSC Police, Bank Exams — REASONING CALENDAR

**What is a Calendar?**

- A Calendar is a systematic arrangement of days, weeks, and months in a defined pattern with which we can easily recognize the required date, month, or week of a particular day.
- Different types of questions that are asked from the Calendar reasoning section are finding the day on a particular date when reference date is given, finding the day on a particular date when reference day is not given, and finally finding a week day on the basis of another week day. Before understanding the types of questions asked for this section along with the tips and tricks for the same, candidates need to know some of the key concepts regarding the Calendar section.
- Calendars:Concepts, Solved Examples & Practice Questions
- We all use Calendars every day. But do you know what the most famous calendar in the World is? The answer is Gregorian calendar. It also happened to be the Indian National Calendar and it was adopted by India on 22nd March, 1957. We are not going to deep dive into that. Rather in this article, we are going to analyse the Calendar Reasoning Section from competitive exam point of view.
- Calendar questions come very frequently in various government examinations such as UPSC, SSC, RBI Grade B, SBI PO, SBI Clerk, IBPS PO, IBPS Clerk, etc.



- Questions which come from this section are usually very easy to solve therefore candidates must know the way to solve the calendar reasoning questions that are being asked. To solve the question related to the Calendar reasoning section, candidates need to read the questions very carefully before drawing any conclusion from it. Let us now see some of the key concepts and types of Calendars from below.

**Points to Remember**

- Day: It is the smallest unit of the calendar. A day is the 7th part of a week and it has 24 hours.
- Week: A week is a combination of 7 days such as Sunday, Monday, Tuesday, Wednesday, Thursday, Friday and Saturday. A week is the 52nd part of a year.
- Month: A month has 28/29/30/31 days. A month is the 12th part of a year.
- Year: Year is the time taken by Earth to make one revolution around the Sun. A year is the 100th part of a century.
- Date: In general, date is a name given to each day. Date is the 28th /29th /30th /31st part of a month. Date is also the 365th/366th part of a years (Lunar/Leap Year)
- Century: A block of 100 years is called a century.
- Ordinary Year: An ordinary year is a year which has 365 days (52 weeks + 1 odd day). Ordinary years are not divisible by 4.
- Leap Year: A leap year is a year which has 366 days (52 weeks + 2 days). Such years are exactly divisible by 4.

**Basic formulas of Calendar**

Here are some of the most important formulas for solving calendar reasoning problems

- Total Days in a Year---- Non-leap year: 365 days, Leap year: 366 days
- Total Weeks in a Year-----52 weeks (non-leap year) or 52 weeks + 1 day (leap year)
- Total Days in a Month--- Varies from 28 to 31 days depending on the month
- Number of Leap Years----(Year / 4) - (Year / 100) + (Year / 400)

(tobe continued....)



Dr. M.Reddi Ramu,
Professor, Viswam Engineering College (Autonomous),
Madanapalli

# అంతర్జాతీయం

**డిసెంబరు 29 - జనవరి 4**

- ఆపరేషన్ అబ్సల్యూట్ రిజాల్వ్ పేరిట అమెరికా సైన్యం వెనెజువెలాపై దాడి చేసి రాజధాని కరాకాస్లో ఆ దేశ అధ్యక్షుడు నికోలస్ మదురో, ఆయన భార్య సీలియా ఫ్లోరెన్స్‌ను అదుపులోకి తీసుకుని అమెరికాకు తరలించింది. వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షురాలిగా డెల్సీ రోడ్రిగ్జ్ నియమితులయ్యారు. మాదక ద్రవ్యాల నిర్వహణ, అక్రమంగా అధికారంలో కొనసాగుతున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న మదురోను అధికారం నుంచి దింపేందుకు గత కొంతకాలంగా అమెరికా ఒత్తిడి తీసుకువస్తున్నది.
- అమెరికా దళాలు వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోని బంధించిన తర్వాత దేశానికి స్వేచ్ఛా సమయం ఆసన్నమైందని ఆ దేశ ప్రతిపక్ష నాయకురాలు నోబెల్ శాంతి బహుమతి గ్రహీత మరియా కొరీనా మచాడో ప్రకటించారు.
- డ్రగ్స్ తయారీ, మాదక ద్రవ్యాల ముఠాలకు క్యూబా, మెక్సికో, కొలంబియా దేశాలు ఆశ్రయమిస్తున్నాయని, అమెరికాకు మాదకద్రవ్యాలు సరఫరా చేస్తూ నార్కో-టెర్రరిజానికి పాల్పడే వారెవరికైనా ఇదే గతి పడుతుందంటూ క్యూబా, మెక్సికో దేశాలను హెచ్చరించారు. ఇదే కారణంతో వెనెజులాపై సైనిక చర్యలు చేపట్టినట్లు ట్రంప్ స్పష్టం చేశారు.
- పెళ్లికి ముందే సెక్స్ చేయడం లేదా సహజీవనం చేయడం శిక్షించదగిన నేరంగా పేర్కొంటున్న చట్టం ఇండోనేషియాలో అమల్లోకి వచ్చింది.
- నాసాకు చెందిన గోడార్డ్ స్పేస్ ఫ్లయిట్ సెంటర్లో ఉన్న అతిపెద్ద లైబ్రరీని మూసివేశారు.
- అంగారక గ్రహంపై హెబ్రస్ వాలీస్ ప్రాంతంలో నీటి గుహలను చైనా శాస్త్రవేత్తలు గుర్తించారు.
- న్యూయార్క్ సిటీ మేయర్‌గా జోహ్రాన్ మామ్దానీ ప్రమాణ స్వీకారం చేశారు. ఈయనకు భారతీయ మూలాలున్నాయి.
- బంగ్లాదేశ్ తొలి మహిళా ప్రధాని ఖలీదా జియా(80) కన్నుమూశారు.
- రష్యా అధ్యక్షుడు పుతిన్ నివాసం పై జరిగిన దాడిని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో పాటు పలువురు దేశాధినేతలు ఖండించారు.

# రాష్ట్రీయం


**డిసెంబరు 29 - జనవరి 4**

- ఆంధ్రప్రదేశ్‌లో విజయనగరం జిల్లా భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంలో ట్రయల్ రన్ విజయవంతమైంది.
- గుంటూరులో ప్రారంభమైన తెలుగు మహాసభలకు సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ పమడిఘంటం శ్రీ నరసింహ ముఖ్య అతిథిగా హాజరయ్యారు
- మాజీ ఎంపీ యార్లగడ్డ లక్ష్మప్రసాద్ రచించిన 'అగ్ని సరస్సులో వికసించిన కమలం ద్రౌపది ముర్ము' పుస్తకాన్ని ఒడిశా గవర్నర్ కంభంపాటి హరిబాబు విజయవాడలో ఆవిష్కరించారు.
- మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో వికసిత్ భారత్ - రోజ్‌గార్ అజీవికా మిషన్ (గ్రామీణ) (వీబీ జీ రామ్ జీ ) చట్టం -2025ను కేంద్ర ప్రభుత్వ గ్రామీణాభివృద్ధి శాఖ తీసుకొచ్చింది. ఈ చట్టం గురించి అవగాహనకు ఆంధ్రప్రదేశ్‌లో అన్ని పంచాయతీల్లో ఈనెల 5వ తేదీన గ్రామ సభలు నిర్వహిస్తారు.
- మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం యథవిధిగా కొనసాగించాలని ప్రతిపాదిస్తూ గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క ప్రవేశపెట్టిన తీర్మానాన్ని తెలంగాణ శాసన మండలి ఏకగ్రీవంగా ఆమోదించింది.

# జాతీయం

**డిసెంబరు 29 - జనవరి 4**


- ఇండోపాక్ ఉద్రిక్తతలను తగ్గించేందుకు మధ్యవర్తిత్వం వహించినట్లు చైనా మంత్రి వాంగ్ యి పేర్కొనటాన్ని కేంద్ర ప్రభుత్వం ఖండించింది.
- ప్రభుత్వ పాఠశాలల్లో న్యూస్ పేపర్ పఠనం తప్పనిసరి చేస్తూ రాజస్థాన్ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.
- పరీక్షకు సన్నద్ధమవుతున్న విద్యార్థులను ప్రోత్సహించేందుకు నిర్వహిస్తోన్న పరీక్షపే చర్చా కార్యక్రమానికి ఈ ఏడాది రిజిస్టర్ చేసుకున్న వారి సంఖ్య 3 కోట్లు దాటింది.
- దేశ రాజధాని ఢిల్లీకి వైమానిక దాడుల నుంచి రక్షణ కల్పిస్తూ 'సుదర్శన్ చక్ర' పేరిట స్వదేశీ ఇంటిగ్రేటెడ్ ఎయిర్ డిఫెన్స్ వెపన్ సిస్టమ్ (ఐఏడీడబ్ల్యూఎస్) ఏర్పాటుకు కేంద్రం ఆమోదం తెలిపింది. డీఆర్డీవో దీనిని అభివృద్ధి చేస్తున్నది.
- దేశంలోనే అత్యంత పురాతనమైన ఆరావళి పర్వతాలకు సరికొత్త నిర్వచనం ఇస్తూ గత నవంబరు 20వ తేదీన ఇచ్చిన తన సొంత తీర్పును సుప్రీంకోర్టు నిలుపుదల చేసింది. ఢిల్లీలో విస్తరించిన ఆరావళి పర్వతాల్లో మైనింగుకు అనుమతులు ఇచ్చే అంశంపై స్పష్టత కోసం కేంద్రం గతంలో ఉన్నతాధికారులతో ఓ కమిటీతన నివేదికలో ఆరావళిలో 100 మీటర్ల కంటే ఎత్తులో ఉన్నవాటిని మాత్రమే 'కొండలు' అని నిర్వచనం ఇచ్చింది. 100 మీటర్లకంటే తక్కువ ఎత్తులో ఉన్న గుట్టల్లో మైనింగుకు అనుమతి ఇవ్వచ్చని తెలిపింది. ఈ కమిటీ నివేదికకు సుప్రీంకోర్టు ఆమోదం తెలపటంతో పర్యావరణ వేత్తలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.



- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉత్తర కర్ణాటక జిల్లా కారవార నౌకాదళ స్థావరం నుంచి కల్వరి శ్రేణి జలాంతర్గామి ఐఎన్ఎస్ వాఘ్షీర్లో సాహస యాత్ర చేశారు. ఈ క్రమంలో జలాంతర్గామిలో ప్రయాణించిన రెండో రాష్ట్రపతిగా రికార్డు సృష్టించారు. 2006 ఫిబ్రవరిలో అప్పటి రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం కూడా కల్వరి శ్రేణి జలాంతర్గామిలో ప్రయాణించారు
- ఇస్రో తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీశ్ ధవన్ అంతరిక్ష కేంద్రం-షార్లో మూడో ప్రయోగ వేదికను ఏర్పాటు చేయనుంది.
- న్యూఢిల్లీ వేదికగా 'ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్ణ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అవార్డులను చిన్నారులకు ప్రదానం చేశారు.
- భారత వైమానిక దళం (ఐఏఎఫ్) వైస్ చీఫ్ ఆఫ్ ఎయిర్ స్టాఫ్‌గా ఎయిర్ మార్షల్ నగేష్ కపూర్ బాధ్యతలు స్వీకరించారు.
- గల్వాన్ యుద్ధం' ఆధారంగా సల్మాన్ ఖాన్ తీసిన బ్యాటిల్ ఆఫ్ గల్వాన్ చిత్రంపై చైనా నిరసన తెలిపింది.
- స్థూల దేశీయోత్పత్తిలో(జీడీపీ) జపాన్‌ను అధిగమించి ప్రపంచంలో నాలుగవ అతిపెద్ద ఆర్థిక శక్తిగా భారత్ అవతరించింది.
- బ్రహ్మోస్ ఏరోస్పేస్ డైరెక్టర్ జనరల్, సీఈవో జైతీర్థ్ ఆర్ జోషిని ఆ పదవి నుంచి తొలగించాలని సెంట్రల్ అడ్మినిస్ట్రేషన్ ట్రిబ్యునల్ (సీఏటీ) ఆదేశించింది
- డీఆర్డీవో నిర్వహించిన దీర్ఘశ్రేణి గైడెడ్ రాకెట్ 'పినాక' తొలి టెస్ట్ ఫ్లైట్ విజయవంతం అయ్యింది. చాందీపూర్లో 120 కిలోమీటర్ల గరిష్ఠ రేంజ్లో దీనిని ప్రయోగించారు.
- తెలంగాణ, ఏపీ రాష్ట్రాల మధ్య జల వివాదాల పరిష్కారానికి 15 మంది అధికారులతో కేంద్రం ప్రత్యేక నిపుణుల కమిటీని ఏర్పాటు చేసింది.





# వీక్లీ రౌండప్

## ఆంధ్రప్రదేశ్‌లో నూతన జిల్లాలు - పరిపాలన ముఖచిత్రం

ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా రెండు జిల్లాలు ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం తుది నోటిఫికేషన్ విడుదల చేసింది. డిసెంబర్ 31, 2025 నుంచి అమల్లోకి వచ్చిన ఈ కొత్త మార్పుల ప్రకారం రాష్ట్రంలో జిల్లాల సంఖ్య 26 నుండి 28కి పెరిగింది. వివరాలు...

| | |
|---|---|
| రాష్ట్ర రాజధాని | అమరావతి |
| రాష్ట్రంలో జిల్లాల సంఖ్య | 28 |
| రెవెన్యూ డివిజన్లు | 81 |
| మొత్తం మండలాలు | 680 |
| మున్సిపల్ కార్పొరేషన్లు | 17 |
| స్వర్ణ గ్రామాలు/ స్వర్ణవార్డులు | 15,004 |
| లోక్‌సభ స్థానాలు | 25 |
| రాజ్యసభ స్థానాలు | 11 |
| అసెంబ్లీ స్థానాలు | 175 |
| శాసన మండలి స్థానాలు | 58 |

ఈ కొత్త మార్పుల ప్రకారం రాష్ట్రంలో ప్రధానంగా ఈ క్రింది మార్పులు వచ్చాయి.


1. కొత్తగా 2 జిల్లాలు ఏర్పాటు

**మార్కాపురం జిల్లా:** ప్రకాశం జిల్లాలోని పశ్చిమ ప్రాంతాన్ని విడదీసి మార్కాపురం కేంద్రంగా ఈ జిల్లాను ఏర్పాటు చేశారు. ఇందులో మార్కాపురం (15 మండలాలు), కనిగిరి రెవెన్యూ డివిజన్లు (6మండలాలు) ఉన్నాయి.

**పోలవరం జిల్లా:** అల్లూరి సీతారామరాజు జిల్లాలోని రంపచోడవరం (8 మండలాలుల), చింతూరు డివిజన్ల (4 మండలాలు)తో కలిపి పోలవరం జిల్లాను ఏర్పాటు చేశారు. దీనికి రంపచోడవరం జిల్లా కేంద్రంగా ఉంటుంది.

**2. జిల్లా కేంద్రం మార్పు -** మదనపల్లెను అన్నమయ్య జిల్లా కేంద్రంగా మార్చారు.(గతంలో జిల్లా కేంద్రం రాయచోటి)

మొత్తం మండలాలు: 24 రెవెన్యూ డివిజన్లు:



మదనపల్లె (11), పీలేరు (8), రాయచోటి (5)

**3. జిల్లాల సరిహద్దుల మార్పులు-**దాదాపు 17 జిల్లాల్లో మండలాల మార్పులు జరిగాయి. వీటిలో ముఖ్యమైనవి:

**కడప జిల్లా:** అన్నమయ్య జిల్లాలోని రాజంపేట, సిద్ధవటం, ఒంటిమిట్ట మండలాలను తిరిగి వైఎస్ఆర్ కడప జిల్లాలో కలిపారు.

**తిరుపతి జిల్లా:** అన్నమయ్య జిల్లాలోని రైల్వే కోడూరు నియోజకవర్గాన్ని తిరుపతి జిల్లాలో విలీనం చేశారు.

**నెల్లూరు జిల్లా:** తిరుపతి జిల్లాలో ఉన్న గూడూరు, చిలుకూరు, కోట మండలాలను తిరిగి నెల్లూరు జిల్లాలో కలిపారు.

**బాపట్ల జిల్లా:** బాపట్ల జిల్లాలోని అద్దంకి నియోజకవర్గాన్ని తిరిగి ప్రకాశం జిల్లాలో చేర్చారు.

గూడూరు నియోజకవర్గంలోని మూడు మండలాలను నెల్లూరు జిల్లాకు, మరో రెండు మండలాలను తిరుపతి జిల్లాకు మార్చారు. కర్నూలు జిల్లా అదోని మండలాన్ని రెండుగా మార్చారు. ఆదోని 1 (29 గ్రామాలు), ఆదోని 2 (17 గ్రామాలు) ఉన్నాయి.

**కొత్త రెవెన్యూ డివిజన్లు:** అడ్డరోడ్డు జంక్షన్ (అనకాపల్లి), మడకశిర, పీలేరు, బనగానపల్లి, అద్దంకి వంటి కొత్త డివిజన్లను ఏర్పాటు చేశారు.

**పేరు మార్పు:** పశ్చిమ గోదావరి జిల్లాలోని పెనుగొండ పేరును 'వాసవీ పెనుగొండ'గా మార్చారు.

మార్పులు లేని జిల్లాలు: విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, పల్నాడు, అనంతపురం

17 జిల్లాల్లో మార్పులు, చేర్పులు

జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాల పునర్విభజన సందర్భంగా ప్రస్తుతం ఉన్న 26 జిల్లాల్లో 17 చోట్ల మార్పులు చేర్పులు జరిగాయి. 9 జిల్లాల్లో ఎలాంటి మార్పులు లేవు.

**మార్పులు తర్వాత జిల్లాల్లో డివిజన్లు, మండలాలు**

| జిల్లా | రెవెన్యూ డివిజన్లు | మండలాలు |
|---|---|---|
| 1. శ్రీకాకుళం | 3 | 30 |
| 2. అనకాపల్లి | 3 | 24 |
| 3. అల్లూరి సీతారామరాజు | 1 | 11 |
| 4. పోలవరం | 2 | 12 |
| 5. కాకినాడ | 2 | 21 |
| 6. అంబేడ్కర్ కోనసీమ | 3 | 19 |
| 7. తూర్పుగోదావరి | 2 | 22 |
| 8. పశ్చిమగోదావరి | 3 | 20 |
| 9. బాపట్ల | 3 | 20 |
| 10. ప్రకాశం | 3 | 28 |
| 11. మార్కాపురం | 2 | 21 |
| 12. ఎస్పీఎస్ఆర్ నెల్లూరు | 4 | 36 |
| 13. తిరుపతి | 3 | 36 |
| 14. చిత్తూరు | 4 | 28 |
| 15. అన్నమయ్య | 3 | 25 |
| 16. వైఎస్సార్ కడప | 5 | 40 |
| 17. శ్రీసత్యసాయి | 5 | 32 |
| 18. కర్నూలు | 3 | 27 |
| 19. నంద్యాల | 4 | 30 |

(అన్నమయ్య జిల్లా కేంద్రం మార్పుపై కోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది)



అనంతారపు కృష్ణయ్య,
డైరెక్టర్
శ్రీ సాయి కోచింగ్ సెంటర్,
కోదాడ, సూర్యాపేట (జిల్లా),
99487 50605